

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 4 అక్టోబర్ 2024 12 పేజీలు




# మసక బారిన మూడో కన్ను





సూర్య కరీంనగర్ ప్రతినిధి

- పని చేయని సీసీ కెమెరాలు
- లోపించిన పర్యవేక్షణ
- దిష్టి బొమ్మల్లా సీసీ కెమెరాలు
- పట్టించుకునే నాథుడే కరువు

2లో

ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు ఇవ్వాలని

# ప్రభుత్వం నిర్ణయం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్
- మహిళా పెద్దగా ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డులు 2లో
- ప్రభుత్వ పథకాలన్నీ డిజిటల్ కార్డు ప్రామాణికం
- పైలెట్ ప్రాజెక్టులో భాగంగా తహెర్ కొండాపూర్‌లో ప్రారంభం



మహిమాన్వితం....

# మహాశక్తి ఆలయం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

- ఘనంగా ఆరంభమైన శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు
- తొలిరోజు బాలాత్రిపుర సుందరి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవార్లు

2లో





# సూర్య కథనానికి స్పందన

- జిల్లా సంక్షేమ అధికారి ఆకస్మిక తనిఖీ
- అంగన్‌వాడీ టీచర్లకు మెమోలు జారి

2లో

సూర్య మల్లాపూర్





సూర్య ఎఫెక్ట్

# ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్రంలో ఆధార్ కార్డు వలె ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా కరీంనగర్ నియోజకవర్గంలో తహేర్ కొండాపూర్ లో జరిగిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు నమోదు కార్యక్రమాన్ని రవాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించినారు.స్వయంగా తాహేర్ కొండాపూర్ గ్రామంలో పలు నివాసాలకు వెళ్లి వివరాలు నమోదు చేసినారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డిజిటల్ కార్డుల ద్వారానే రేషన్ కార్డు ,హెల్త్ కార్డు , పింఛను , ప్రభుత్వ పథకాలన్నీ ప్రామాణికం కానున్నాయి అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో ప్రారంభిస్తున్నారు.రాష్ట్రం మొత్తం 119 నియోజకవర్గాల్లో 288 చోట్ల ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ ప్రారంభం అయింది అని అన్నారు.ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమం కోసం ఒక గ్రామం , మున్సిపాలిటీ లో ఒక



వార్డ్ పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేశారు .ఎంత మంది పౌరులున్న కుటుంబం పరంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పం తీసుకుంది.ఇందులో కుటుంబ ఆస్తుల వివరాలు ఆర్థిక లావాదేవీలు అడగరు.కుటుంబ సభ్యుల సంఖ్య ఒక గ్రూప్ ఫోటో లాంటి వివరాలు మాత్రమే అడుగుతారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు.ఇంట్లో నలుగురు పిల్లలు ఉండి పెళ్ళిళ్ళు అయి వారికి పిల్లలున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇస్తారు.ఈ కార్డు ఉంటే ప్రభుత్వ పథకాలు ఎక్కడైనా తీసుకోవచ్చు అని అన్నారు.డిజిటల్ గుర్తింపు కార్డు ఫ్యామిలీ పెద్దగా మహిళా పేరు మీదనే వస్తుంది.గుర్తింపు కార్డు ద్వారానే ఇందిరమ్మ ఇళ్లు ,పింఛన్లు ప్రభుత్వ పథకాలు అన్ని డిజిటల్ కార్డు ద్వారానే వస్తాయి. కర్ణాటక హర్యానా లాంటి ప్రాంతాల్లో ఇప్పటికే ఈ డిజిటల్ కార్డులను అమలు చేస్తున్నారు అని అన్నారు.ఇప్పటికే అక్కడ మా అధికారులు అక్కడ పరిశీలించి అధ్యయనం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసింది ఇప్పటికే లక్షా ,లక్షా 50 వేలు ,2 లక్షల లోపు ఉన్న వారికి రుణమాఫీ పూర్తైంది.2 లక్షల పైన ఉన్న వారికి 2 లక్షల వరకు దసరా లోపు మాఫీ అవుతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు.గత ప్రభుత్వం లో లక్ష రూపాయల రుణమాఫీ నాలుగు విడతలుగా చేశారు..మేము ఒకేసారి పూర్తి చేశాం.అర్హత ఉండి ఎక్కడైనా రుణమాఫీ కాకపోతే అధికారులకు వివరాలు ఇవ్వాలి అని అన్నారు.ఈ పైలెట్ ప్రాజెక్ట్ కార్యక్రమం లో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురండి..ఫ్యామిలీ డిజిటల్ కార్డుల్లో కుటుంబ సభ్యుల సంఖ్య గుర్తింపు ఫోటో తదితర వాటి వివరాలు సేకరణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఆర్డీవో , ఎంపిడీవో ,ఇతర అధికారులు,కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

# మహిమాన్వితం.... మహాశక్తి ఆలయం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ మహాశక్తి అమ్మవారి ఆలయంలో నేటి నుండి శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో గురువారం వేలాది మంది భక్తులు 9 రోజులపాటు 'భవానీ దీక్ష' చేపట్టేందుకు మహాశక్తి అమ్మవారి ఆలయానికి తరలివచ్చారు. భవానీ మాలాధారులై అమ్మవారి సేవలో పాల్గొన్నారు. ఊహించని రీతిలో మహిళలు, బాలికలు కూడా పెద్ద సంఖ్యలో భవానీ దీక్ష తీసుకోవడం విశేషం. ఖర్చుతో పనిలేకుండా, దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కరీంనగర్ లోని మహాశక్తి అమ్మవార్ల ఆలయంలోనే భవానీ దీక్ష తీసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. భవానీ దీక్ష చేపట్టే భక్తులందరికీ దేవాలయంలోనే చేపట్టే అన్ని రకాల పూజలు, సేవలు ఉచితంగా అందుబాటులో ఉంచారు. భగవంతుడికి భక్తులందరూ సమానమేనని చాటి చెప్పేందుకు ఎలాంటి రుసుం లేకుండా, హుండీ లేకుండా ఉచితంగా అమ్మవారిని దర్శించుకునేలా చర్యలు తీసుకున్నారు. నవరాత్రి ఉత్సవాలు పూర్తయ్యే వరకు భవానీ దీక్ష చేపడుతున్న వేలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. దేవాలయ ఆవరణలో



అన్నదానం ఏర్పాటు చేశారు. దేవీ నవరాత్రి ఉత్సవాల తొలిరోజైన గురువారం నాడు కనీవినీ ఎరగని రీతిలో అమ్మవారి ఆలయానికి జనం పోటెత్తారు. ఒకవైపు జన సందోహం... మరోవైపు భవానీ దీక్షాపరులతో కరీంనగర్ మహాశక్తి ఆలయం పోటెత్తింది. తొలిరోజు బాలాత్రిపుర సుందరి అవతారంలో ముగ్గురు అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు. మహిమాన్వితమైన మహాశక్తి ఆలయాన్ని దర్శించుకుని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు రాష్ట్రం నలువైపుల నుండి తరలివస్తున్నారు. భక్తులతో మహాశక్తి ఆలయం జన సందోహంగా మారింది.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సైతం ఉదయం నుండి రాత్రి పొద్దుపోయేదాకా అమ్మవారి ఆలయంలోనే గడుపుతున్నారు. వేలాదిగా తరలివస్తున్న భక్తులను కలుస్తూ వారి విజ్ఞాపనలు స్వీకరిస్తున్నారు. భవానీ భక్తులతో కలిసి బాలా త్రిపుర సుందరి అవతార రూపంలో దర్శనమిస్తున్న అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవార్లను రోజుకో అవతారంలో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు. ఈరోజు శ్రీ బాలాత్రిపుర సుందరి దేవి (శైలపుత్రి)గా దర్శనమిచ్చిన అమ్మవార్లు రేపు శ్రీ గాయత్రి దేవి (బ్రహ్మచారిణి)గా భక్తులకు దర్శనమివ్వనున్నారు. అట్లాగే ఈనె 5న శ్రీ అన్నపూర్ణ (చంద్ర ఘంట) దేవిగా, 6న శ్రీ లలితా దేవి దేవి (కూష్మాండ )గా, 7న మహాచండీ దేవి (స్కంద మాత)గా, 8న శ్రీ మహాలక్ష్మి దేవి (కాత్యాయని)గా, 9న శ్రీ సరస్వతి దేవి (కాళరాత్రి)గా,10న దుర్గాష్టమి శ్రీ దుర్గాదేవి (మహాగౌరి)గా, 11న శ్రీ మహిషాసురమర్దిని దేవి (సిద్ధి రాత్రి)గా, విజయ దశమి పర్వదినమైన 12వ తేదీన శ్రీ రాజరాజేశ్వరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిస్తారు.

# మసక బారిన మూడో కన్ను

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నిఘా అనే పదం వింటేనే ముందుగా గుర్తుకు వచ్చేది సీసీ కెమెరాలు.. అలాంటి సీసీ కెమెరాల పర్యవేక్షణను నేడు పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. వంద మంది పోలీసులు చేసే పనికి ఒక్క సీసీ కెమెరా సమానం అని అంటారు. అలాంటి సీసీ కెమెరాలు నేడు దిష్టిబొమ్మల్ల ఎక్కడ పడితే అక్కడ ఉంటున్నాయి. గతంలో సమాజంలో జరిగే అసాంఘిక చర్యలు గుర్తించడం కోసం,నిఘా వ్యవస్థ కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నేడు ఉపయోగంలో లేక మూలన పడ్డాయి. గ్రామాల్లో, నగరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీసులు, అధికాలులు



ప్రజలకు అవగాహన కల్పించి వాటిని ఏర్పాటు చేశారు. కొద్ది రోజులు వాటి ఉపయోగంలో ఉన్నా.. తర్వాత వాటిని పట్టించ ుకునే వారు లేకుండా పోయింది.దీనితో ప్రధాన కూడళ్ళలో, జాతీయ రహదారులపై ఏర్పాటు చేసిన సీసీ కెమె రాలు ఉపయోగంలో లేకుండా పోయినాయి. పోలీసులు,అధికారులు వాటిని ప్రారంభించడానికి వరకే పరిమితం అయ్యారు. తర్వాత వాటి పర్య వేక్షించే వారు లేకుండా పోయారు.దీనితో వాటి ని పట్టించుకునే వారు ఎవరున్నా ప్రశ్న ఉత్పన్న మవుతుంది. దీంతో గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిర్వ హణ భారంగా మారుతు ంది. గ్రామాల్లో... జాతీయ రహదారులపై జరుగుతున్న వివిధ నేర సంఘటనలకు తెలుసుకో వాలనుకున్నప్పుడు సీసీ కెమెరాలు ఉపయోగంలో లేకపోవడంతో సమ స్యలకు పరిష్కార మార్గం దొరకడం లేదు. ఇప్ప టికైనా అధికారు లు, పోలీసులు సీసీ కెమె రాలు ఉపయోగంలోకి తీసు కువచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# రాజన్నాలయంలో శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వస్తి పుణ్యావాచనం, అంకురార్పణ, కలశ స్థాపన, కలశ ప్రతిష్ట, గాయత్రి హవనం తదితర కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం శ్రీస్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతలు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి లలిత సహస్రనామ సహిత చతుషష్టి పూజలను ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా నిర్వహించారు. దేవి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మొదటిరోజు శ్రీ రాజరాజేశ్వరీ దేవి శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పది రోజులపాటు అమ్మవారు శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్ర గంట, కుష్మాండ, స్కంద మాత, కాత్యాయిని, కాళరాత్రి, మహాగౌరి, శ్రీ రాజరాజేశ్వరి సిద్దిదా అవతార అలంకారాలలో భక్తులకు దర్శనం ఇవ్వనుంది. దేవీ నవరాత్రి ఉత్సవాల ఈ సందర్భంగా ఆలయంలో జరిగే ఆర్జిత సేవలైన కళ్యాణం, కుంకుమ పూజలు, అభిషేకాలు, అన్న పూజలను అధికారులు రద్దు చేశారు.

# అసెంబ్లీ ఆవరణలో బతుకమ్మ వేడుకలు

## - వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో అసెంబ్లీ, కౌన్సిల్ మహిళా ఉద్యోగులు,సిబ్బంది గురువారం బతుకమ్మలు పేర్చి అసెంబ్లీ లాబీల్లోని మెంబర్స్ లాంజ్ బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ముదిరాజ్ ఎమ్మెల్యేలతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

# హోరాహోరీగా క్రికెట్ టోర్నమెంట్

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామ గాజుల నందన్ అలియాస్ (చోటు) స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ హోరా హోరీగా సాగుతున్నాయి.గాజుల నందన్ స్మారక జ్ఞాపకార్థం మండల అధ్యక్షులు గాజుల శ్రీనివాస్( రమాదేవి) తల్లిదండ్రులు కేశవపట్నం చోటు నందన్ యూత్ టీం ల సహకారంతో టోర్నమెంట్ ఏర్పాటు చేసి పోటీలను నిర్వహిస్తున్నారు .రెండవ రోజు సాయంత్రం జర్నలిస్టుల, కేశవపట్నం సీనియర్ జట్ల మధ్య పోటీలు జరిగాయి. మ్యాచ్ ను చోటు జట్టు కెప్టెన్ సంపత్,టాస్ వేసి ప్రారంభించారు.ఈ మ్యాచ్లు మూడు వారాలపాటు నిర్వహిస్తున్నట్లు క్రీడ నిర్వాహకులు గాజుల శ్రీనివాస్ తెలిపారు ఈ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్లో 32 జట్లు పాల్గొంటున్నాయని ఆయన అన్నారు. ఈ గట్టులకు క్రీడా దుస్తులను పంపిణీ గా ఆకుల బత్తిని విజయ్ కుమార్, మాజీ జెడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాసరెడ్డి, మొలుగూరి సదానందం, వడ్లూల వేణుగోపాల్, జర్నలిస్టులకు క్రీడ దుస్తులు తనకు బ్రదర్స్ పంపిణీ చేశారు.

# సూర్య కథనానికి స్పందన

**సూర్య మల్లాపూర్**

అంగన్‌వాడీల్లో అధికారులు రారన్న ధీమా' అనే శీర్షికన అక్టోబర్ 29న నేటి దినపత్రిక సూర్యలో ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు జిల్లా సంక్షేమ అధికారి బొనగిరి నరేష్, సిడిపివో కె.మణెమ్మ లు మల్లాపూర్ మండలంలోని సాతారం, గుండంపెల్లి, పాతదామరాజ్ పల్లి, వాల్గొండా గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వాల్గొండా, పాతదామరాజ్ పల్లి గ్రామాల నలుగురు అంగన్‌వాడీ టీచర్లకు మెమో లు జారి చేసినట్లు సిడిపివో తెలి పారు. జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ.. గర్భవతులకు, పిల్లలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందజేస్తూ పోషక విలువలు కలిగిన ఆహారం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు

# సర్దార్‌కు అంబేద్కర్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ అభయం

## - ఎమ్మెల్సీ నామినేషన్ రుసుంను విరాళంగా అందజేత

**సూర్య, కరీంనగర్ టౌన్**

కరీంనగర్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ విస్తృత ప్రచారం చేసినారు.అంబేద్కర్ స్టేడి యంతో పాటు ప్రయివేట్ సంస్థలలో సర్దార్ రవీందర్ సింగ్ ప్రచారం చేసినారు. ఉదయం అంబేద్కర్ వాకింగ్ చేసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సర్దార్ రవీందర్ సింగ్ కు మద్దతు ప్రకటించి 10,116/- రూపా యల విరాళాన్ని వాకర్ అసోసియేషన్ సభ్యులు వారికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ నేను జీవిత ఓనమాలు ఈ అంబేద్కర్ స్టేడియంలోనే నేర్చుకు న్నానని ఇందులో చేసిన క్రీడ ప్రాక్టీస్ నాన్ను జీవితం విజయం దిశగానే తీసుకు పోయిందని అందుకే మీ అందరి ఆశీస్సుల కోసం ఈరోజు



ఇక్కడకు రావడం జరిగిందని నేను ఎమ్మెల్సీగా గెలిచిన వెంటనే అంబేద్కర్ స్టేడియం అభివృద్ధి కోసం కృషి చేస్తాను.నన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పరిధిలో ఉన్న ప్రతిపట్టభద్రుడికి ఒక్క రూపాయికే హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని ఈ నాలుగు ఉమ్మడి జిల్లాలలో అమలు పరిచే విధం గా నేను కృషి చేస్తానని, ఇంకా వారి కోసం అనేక ఒక్క కొత్త పథకాలు తీసుకోని వస్తానని, ఈ రూపాయి హెల్త్ ఇన్సూరెన్స్ పథకం ద్వారా ప్రతి పట్టభద్రుడి కుటుంబంలో ఒక భరోసా తీసుకు వస్తానని వారు అన్నారు. అదేవిధంగా శాసనమండలిలో నిరు ద్యోగుల పక్షాన వారి గొంతుకగా పట్టభద్రులకు ప్రభుత్వ పరంగా వారికి రావాల్సిన న్యాయమైన హక్కుల కోసం వారిలో ఒకడిగా పోరాటం చేస్తానని వారు అన్నారు.కరీంనగర్ మేయర్‌గా నాకు ఒకసారి అవకాశం వస్తే ఒక్క రూపాయితోనే అనేక పథకాలను రూప కల్పన చేసి కరీంనగర్ ప్రజలకు అమలు పరిచిన తీరు మన అనుభవం లో ఉంది. ఈ కార్యక్రమం లో మాజీ కార్పో రేటర్ సాదవేణి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కెమసా రం తిరుపతి, రమణారెడ్డి, పెంచాల కిషన్ రావు, ఒల్లల శ్రీనివాస్, సర్దార్ బిషన్ సింగ్, కొత్తకొండ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రెవిన్యూ అధికారికి వినతి పత్రం అందజేత

**సూర్య, కొత్తపల్లి**



బ్లాక్ మార్కెట్‌కు ఉల్లిగడ్డలను తరలిం చిన వ్యక్తులు గుత్తేదారులు సంస్థలపై చర్య తీసుకోవాలని డి ఎస్ ఎస్ ఆధ్వ ర్యంలో నిరసన జిల్లా కలెక్టర్‌కి ఫిర్యా దు, కేంద్ర ప్రభుత్వం( నాఫెడ్) ద్వారా రాయితీతో కూడిన ఉల్లిగడ్డలను కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర 30 రూపాయలకుకే పేద ప్రజలకు పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ద్వారా అంద జేయాలని కరీంనగర్ జిల్లాకు వందలాది టన్నుల ఉల్లిగడ్డను పంపిణీ చేసినప్పటికీ అట్టి ఉల్లిగడ్డను ఆ రాయితీ నిత్యావసర సరుకును బ్లాక్ మార్కెట్కు దళారులు తరలించి పేద ప్రజల పొట్ట గొడుతున్నారు మరియు అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్లనే ఇటు గుత్తేదారులు అక్రమ మార్గంలో ధర్నార్జన ధ్యేయంగా గోదాముల నుండి ఏకంగా వివిధ ట్రేడర్స్కు పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ మధ్యనే శనివారం మార్కెట్ లోని ఒక ట్రేడర్స్ కు 100 టన్నుల ఉల్లిగడ్డ బ్లాక్ లో ఈ దళారులు సరఫరా చేయ డం జరిగింది. కావున దీనిపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని నిత్యవసర సరుకులు మరియు ఉల్లిగడ్డలు పేదలకు అందే విధంగా చూడాలని మరి యు అలాంటి దుర్మార్గపు అవినీతికి పాల్పడ్డ గుత్తేదారులపై చర్య తీసుకొని వారి ట్రేడ్ లైసెన్సులను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు ఇట్టి కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు నేరెళ్ల రవీందర్ డి ఎస్ ఎస్ స్టేట్ చీఫ్ సెక్రటరీ శ్రీనివాస్ బిజెపి దళిత మోర్చా నాయకులు లక్ష్మీనారా యణ డి ఎస్ ఎస్ నాయకులు తడగొండ రాజేష్ మద్దెల ప్రవీణ్ మరియు నేరెళ్ల వెంకటేష్ భాస్కర్ రాజయ్యలు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై పట్టింపేది

## ప్రత్యేకధికారుల పాలనలో పడకేసిన పారిశుధ్యం

**- దుర్వాసన,ఈగలు,దోమలతో అవస్థలు పడుతున్న ప్రజలు**

**- గ్రామానికి రాని ప్రత్యేక అధికారి**

**సూర్య, సైదాపూర్**



మురికి కాలువల దుర్గంధం వాసన కు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, దానికి తోడు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలుతు న్నాయి. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై పట్టించుకోని సంబంధిత అధికారులు.ప్రత్యేక అధికారులు ఎప్పుడు గ్రామాల్లో విధులకు హాజరవుతు న్నారో అడిగే దిక్కే లేకుండా పోయింది.పంచాయతీ కార్యదర్శులకు సమ స్యలు చెప్పుకున్నా అవి పరిష్కారం కాకపోవడంతో కార్యదర్శులకు చెప్పు కోవడం ప్రయోజనం లేదని ప్రజలు వాపోతున్నారు.కరీంనగర్ జిల్లా, సైదాపూర్ మండల వ్యాప్తంగా కొన్ని గ్రామపంచాయతీలలో మురికి కాలువల వ్యర్థాలను తీసి రోడ్లపై వేయడంతో దుర్వాసన,దోమలు ఈగల ప్రభావం వలన డెంగ్యూ,టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు ప్రబలు తున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ అధికారులు, సిబ్బందిపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక అధికారులు గ్రామాలకు వెళ్లడం లేదు ఇప్పటికైనా గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేపట్టి, దోమల మందులు పిచికారీ చేయాలనీ ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా ప్రారంభమైన దుర్గా దేవి శరన్నవరాత్రులు

**సూర్య, చొప్పదండి**



దుర్గా దేవి శరన్నవరాత్రులు చొప్పదండిలో గురు వారం ఘనంగా ప్రారంభం అయ్యాయి.ప్రధాన ఆలయాలు, ముఖ్య కూడళ్ళలో దుర్గా దేవి అమ్మ వారిని విగ్రహాలను ప్రతిష్టించి పూజలు నిర్వహిం చారు. ఇందులో భాగంగా చొప్పదండి మండల ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయం వైశ్యభవన్ దుర్గా దేవి శరన్నవరాత్రులు ఘనంగా ప్రారంభించారు. 13వ వార్షికోత్సవం కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బుడగ జంగాల కాలనీ

## సమస్యల పరిష్కారానికి ప్రణవ్ బాబు కృషి

**సూర్య, హుజురాబాద్**



బుడగ జంగాల కాలనీ వాసుల సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన మాట ప్రకారం గురువారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు కాలనీ రోడ్లు చదును చేసి మాట నిలబెట్టుకున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బుడగ జంగాల కాలనీ రోడ్లు జలమయమై ఇండ్ల లోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడిన విషయం విధితమే. ఆ సమ యంలో బుడగ జంగాల కాలనీ సందర్శించిన ప్రణవ్ బాబు కాలనీ సమ స్యలు పరిష్కరిస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రణవ్ బాబు బుధ, గురువారాలలో కాలనీలోని పలు రోడ్లపై మొరం పోసి చదును చేయించారు. తమ కాలనీ సమస్యల పరిష్కారంకై చొరవ చూపిన ప్రణవ్ బాబుకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ మంచి నీటి సహాయకులకు శిక్షణ శిబిరం

**సూర్య, వీణవంక**



మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో గ్రామ మంచి నీటి సహాయకులకు శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ శిబిరం అక్టోబర్ 3,4,5,7 తేదీలలో నిర్వహించడం జరు గుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామ మంచినీటి సహాయకులకు చేతి పంపు ల, బోర్ బావుల రిపేర్, సింగిల్ ఫేస్, త్రీ ఫేస్ మోటార్ల రిపేరు, పైపు లైన్ల రిపేరు చేయుటకు, స్వచమైన మంచి నీరు అందించుటకు అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఇంట్రా డిప్యూటీ ఈఈ మసీయొద్దీన్, గ్రిడ్ డిప్యూటీ ఈఈ బాలరాజు, రొంటాల శ్రీనివాస్, ఏఈఈ (ఆర్ డబ్ల్యూఎస్) వీణవంక, ప్రసాద్ ఏఈఈ (గ్రిడ్), సురేందర్ కుమార్, ఎంపివో వీణవంక పాల్గొన్నారు.

## రెండో విడత రాని

## దళిత బంధు కుటుంబాలకు ధర్మ సమాజ్ అండా

**సూర్య, జమ్మికుంట రూరల్**



గురువారం హుజురాబాద్ నియో జకవర్గం పరిధిలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా నాయకుల సమావేశంలో దళిత బంధు రెండో విడత గురించి సమావేశం ఏర్పా టు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర రీజినల్ ఇంచార్జీ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ చిలువేరు శ్రీకాంత్ మాట్లాడుతూ దళిత బంధు రెండో విడత రాని ప్రతి పేద కుటుంబాలకు న్యాయం జరిగే వరకు ధర్మ సమాజ్ పార్టీ అండగా ఉంటుందని, బిఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మూడు పార్టీలు కలిసి పేద కుటుంబాలకు వివక్ష రహితంగా ప్రవర్తిస్తూ వారి యొక్క రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసం వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. అదే విధంగా హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేదలకు రెండో విడత దళిత బంధు రాకుండా అడ్డుకున్నాడని, ఈ నాయకుడే కాంగ్రెస్ తో కుమ్మక్కై రాజకీయ భవిష్యత్తు కాపాడుకోవడం కోసం పేదలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు రవితేజ, సందీప్, రవికుమార్, సాగర్, సదానందం, రాకేష్, రవి కిరణ్, శివాజీ, శ్రీనివాస్, వినోద్‌లు పాల్గొన్నారు.

## న్యాయవాదులపై పోలీసుల దాడి పట్ల నిరసన

**సూర్య, హుజురాబాద్**



హైదరాబాద్‌లోని సిటీ సివిల్ కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాది కలీంపై మాదన్నపేట పోలీసుల దాడిని ఖండి స్తూ హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కోర్టు ఆవర ణలో న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియే షన్ కార్యదర్శి మట్టేల తిరుపతి మాట్లాడుతూ న్యాయ వ్యవస్థను, న్యాయవా దులను కించపరుస్తూ పోలీసులు మాట్లాడిన తీరు సరికాదని అన్నారు. కలీంపై పౌరుష పదజాలంతో మాట్లాడి దాడి చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల మీద జరుగుతున్న దాడులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే న్యాయ వాదుల రక్షణ కోసం చట్టం కూడా వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పులుగు లింగారెడ్డి, భూమిరెడ్డి, యతి పతి అరుణ్ కుమార్, నరసింహస్వామి, శ్రీనివాస్, లింగమూర్తి, చౌడమల్ల భాను కిరణ్, మంచికట్ల రాజేందర్, మురళి, భూషణ్, మౌనిక, సౌమిత్ర, హరిహరన్, కళ్యాణ్, కుమార్, ఆస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**సూర్య, తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండ లం మొగిలిపాలెం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కాల్వ సుమలత గత రెండు సంవ త్సరాల నుంచి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతు మృతి చెందింది. వారి కుటుంబాన్ని ఆదుకొనుటకు మొగిలి పాలెం గ్రామస్తులు సహకరించి గురువారం ఆ కుటుంబానికి డెబ్బై ఎనిమి ది వేల రూపాయలు నగదును వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,ఎలకపల్లి సంపత్, లింగయ్య,చిన్నబోయిన రవి, వర్కోలు మల్లయ్య, జక్కుల శ్రీనివాస్,కేశవులురజాక్, మహేష్, సంపత్, మల్లేష్, విజయ్, శ్రవణ్, మల్లేష్, పోచయ్య, చంద్రయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్శేడ్‌లో హెల్త్ క్యాంప్

**సూర్య, కొత్తపల్లి/కరీంనగర్ రూరల్**



దుర్శేడ్ గ్రామంలో ఫ్లోరేట్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో డాక్టర్ శ్రవణ్ రావు ఆధ్వ ర్యంలో ఉచిత పిల్లల వైద్య శిబిరం నిర్వహించారు.చిన్నపిల్లల సంబం ధించిన వ్యాధులు గుర్తించి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రవణ్ రావు పాల్గొన్నారు.

## పిచ్చికుక్క దాడిలో పలువురికి

## గాయాలు, ఒకరి పరిస్థితి విషమం

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో పిచ్చికుక్క స్వైర విహారం చేసి దాడి చేసిన ఘట నలో ఐదుగురికి గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పిచ్చి కుక్కల దాడిలో గండి స్వరూప, మొగిలిపాక వెంకటస్వామితో పాటు మరో ఇద్దరు గాయప డగా ఇంటిముందు ఆడుకుంటున్న మద్దర్ల అక్షర అనే పాపపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడింది. తీవ్రంగా గాయప డిన చిన్నారిని వరంగల్ ఆసుపత్రికి తరలించారు. కుక్క దాడిలో గాయప డిన మిగతావారు జమ్మికుంటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించు కున్నారు. ప్రజలను గాయపరుస్తూ తిరుగుతున్న పిచ్చికుక్కను చంపి వేయా లంటూ స్థానికులు గ్రామపంచాయతి ఎదుట నిరసన వ్యక్తం చేశారు. దీంతో స్థానికులు కుక్కను వెంటాడి చంపివేశారు. మండలంలో పిచ్చికుక్కల బెడద ఎక్కువగా ఉండడంతో పలువురికి గాయాలు కావడంతో పాటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పిచ్చి కుక్కల దాడిలో ప్రజలు గాయపడడంతో పాటు భయాందోళన చెందుతున్నప్పటికీ అధికారు లు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం కోరపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి తారక రామా రావును వివరణ కోరగా తక్షణమే చర్యలు చేపట్టి కుక్కల బెడద నుండి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# త్రిశక్తిమాత ఆలయంలో దుర్గామాత దీక్షలు

**సూర్య- కోరుట్ల**

కొలిచినవారికి కొంగుబంగారంగా గణేష్ నవ దుర్గమండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత ఆలయంలో నవరాత్రోత్సవాలకోసం ఆలయ అర్చకులు పాలేపు శివ కుమార్ నిర్వహణలో 250 పైనే దుర్గామాత దీక్షలు చేపట్టారు. పిల్లల నుండి, వృద్దుల వరకు నియమనిష్టలతో తొమ్మిదిరోజులపాటు దీక్షలో ఉంటారు.
కోరుట్ల పట్టణంలో గణేష్ నవదుర్గమండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత ఆలయం ఎంతో ప్రాశస్త్యం కలిగిన ఆలయంగా చెప్పుకుంటారు, సుమారు 47 సంవత్సరాలుగా ఇక్కడ ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున దీక్షలు తీసుకుంటారు.ఇక్కడి అమ్మ




వారిని దర్శించుకునేందుకు నిజామాబాదు, వరంగల్, ఆదిలాబాదు, కరీంనగర్ తోపాటు వివిధ ప్రాంతాలనుండి భక్తులు వస్తుంటారు. దుర్గామాత నవరాత్రుల ఉత్సవాలు ఈ ఆలయంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తారు, పెద్ద ఎత్తున దుర్గామాత దీక్షలు తీసుకోవడం ఇక్కడి విశిష్టత, గురువారం ఆలయంలో దుర్గామాత దీక్షలు తీసుకున్నారు. తొమ్మిది రోజులపాటు నియమ నిష్ఠలతో అమ్మవారిని కొలిచి, అనంతరం దీక్ష విరమింప చేస్తారు, గణేష్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాతా దేవాలయంలో ఇక్కడ నిత్యం పూజలు నిర్వహిస్తారు, ఈ కార్యక్రమంలో గణేష్ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి ఆడువాల ప్రభాకర్,11వ వార్డు కౌన్సిలర్ దాసరి సునిత, గంగుల రాంగోపాల్, ముక్కెర చంద్రశేఖర్, సభ్యులు కస్తూరి రాజేశ్వర్, కటుకం గంగారాం, సంకు అశోక్, గాజుల రమేష్,వెంకటేశం, కస్తూరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం ద్యేయంగా పనిచేస్తా
## - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల అర్బన్**

అభివృద్ధి, సంక్షేమం ద్యేయంగా పనిచేస్తా అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్స్‌లో జగిత్యాల పట్టణ, అర్బన్, రూరల్ మండలాలకు చెందిన 149 మంది ఆడబిడ్డలకు మంజూరైన ఒక కోటి 49 లక్షల 17 వేల రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను, 97 మంది లబ్ధిదారులకు మంజూరైన 30 లక్షల రూపాయల విలువగల సీఎం సహాయనిధి చెక్కులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పని చేసి జగిత్యాల అభివృద్ధి కి కృషి చేస్తా అన్నారు. జగిత్యాల డబల్ బెడ్ రూం ఇండ్లు రాష్ట్రానికే తలమానికం అని, డబల్ బెడ్ రూం ఇండ్ల



మౌలిక సదుపాయాల కొసం 14 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభం అయ్యాయన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో ఆలయాల భజన మందిరం నిర్మాణానికి నిధులు మంజూరు చేయటం జరిగిందని తెలిపారు. 4 కోట్లతో సమీకృత మార్కెట్ ప్రారంభించామని,ప్రజల సహకారం అవసరం అని,దాదాపు 30 వేల జనాభా కు ఉపయోగకరంగా ఉంటుంది అని అన్నారు. హెూల్ సేల్ పూలు,పండ్ల మార్కెట్, చేపలు,ఇతర మాంసం మార్కెట్‌లు రావడం వల్ల అందరికీ లాభదాయకం అన్నారు. జగిత్యాల పట్టణానికి వరద ప్రభావిత వార్డులకు జిల్లా కలెక్టర్‌ను కోరగా వెంటనే 50 లక్షలు మంజూరు చేశారని, ప్రజల సౌకర్యార్థం పురపాలక సంఘం సభ్యులు త్వరిత గతిన పనుల ప్రక్రియ మొదలు పెట్టాలని కోరారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, తహసిల్దార్ లు రామ్మోహన్,శ్రీనివాస్, కౌన్సిలర్‌లు,కో ఆప్షన్ సభ్యులు,మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిదులు రెవెన్యూ సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన దేవాలయ భూమిని ఇప్పించాలని వి డి సి సభ్యుల వినతి

**సూర్య-కథలాపూర్**



దేవాలయ భూమిని అక్రమంగా పట్టా చేసుకొని గ్రామస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్న వారి నుండి భూమిని ఇప్పించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి తక్కల్లపల్లి వి డి సి సభ్యులు వినతి పత్రం అందజేశారు. గురువారం కరీంనగర్‌లోని ఆయన నివాసంలో కలిసి భోగేశ్వర స్వామి ఆలయ భూమి ఆక్రమణకు గురైన తీరును కేంద్ర మంత్రికి వివరించినట్లు వి డి సి అధ్యక్షుడు మిట్టపల్లి జైపాల్ రెడ్డి తెలిపారు. చందాల ద్వారా ఆలయానికి భూమిని కొంత మంది దాతలు అందజేసారని, దీనిని ఆసరా చేసుకొని అక్కడ పూజలు నిర్వహించిన జగదీశ్వర నంద స్వామి (తోట రాజయ్య) పంతులు తన పేరుపై భూమిని పట్టా చేసుకున్నారని, ఆనంతరం సిరిసిల్ల జిల్లాకు చెందిన ఓ వ్యక్తికి పట్టా చేసినట్లు ఆయనకు తెలిపామని అన్నారు. దేవాలయానికి సంబంధించిన భూమిని దేవాలయానికి ఇప్పించాలని కోరా గా కేంద్ర మంత్రి సానుకులంగా స్పందించారని పేర్కొన్నారు.ఈ సంద ర్భంగా వి డి సి సభ్యులు రంగు గంగారాం, బద్దినపల్లి మోహన్, కొమ్ముల మల్లయ్య, పంది శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# నేడు మండల సర్వ సభ్య సమావేశం

**సూర్య - కథలాపూర్**

నేడు మండల కేంద్రంలోని ఎంపిపి కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు గురు వారం ఎంపిడిఓ శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశంనకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరు కానున్నారని అధికారులు తమ తమ నివేదికలతో సభకు సకాలంలో హజారు కావాలని కోరారు.

# రైతుబంధు రుణమాఫీ కాలేదని ఎమ్మెల్యేను కలిసిన రైతులు

**సూర్య జగిత్యాల టౌన్**



రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో దాదాపు 200 మంది పైడుమడుగు ఇండియన్ బ్యాంకులో రుణాలు పొందారని ఈ బ్యాంకులో మెజారిటీ శాతం రైతులకు రుణమాఫీ అమలు కాలేదని, రుణమాఫీ అమలు చేసే విధంగా కృషి చేయాలని రైతులు ఎమ్మెల్యేకు క్యాంపు కార్యాలయంలో గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే జగిత్యాల జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ తో మాట్లాడి సమస్య తెలుసుకొని, ప్రభుత్వం దృష్టికి వ్యవసాయ శాఖ మంత్రి, ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి 100 శాతం రుణమాఫీ అమలుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏ యం. సి ఛైర్మెన్ గన్నె రాజీరెడ్డి, రఘుపతి రెడ్డి,గంప ఆనంద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం నరసింహులపల్లి గ్రామంలో విలేజ్ టు విలేజ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి తో కలిసి గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కేడిసీసీ జిల్లా డైరెక్టర్ ముప్పాల రామచందర్ రావు,మాజీ సర్పంచులు రిక్కల ప్రభాకర్,మహిపాల్ రెడ్డి, చీక్రం మారుతి,అజ్మీరా ప్రభాకర్,పర్వతం రమేష్,మాజి ఎంపీటీసీ సుషీన్,నాయకులు నారాపాక రమేష్, శీలం రమేష్,మిట్టపెల్లి గంగన్న,శ్రీనివాస్ రావు ,ఆడేపు రవి,రామకిస్ట్ గంగాధర్, ఎలమట్ల హరీష్, సూద నారాయణ, రాకేష్, గోపి నాయక్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా నవదుర్గా మాత శోభా యాత్ర

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని గోవిందుపల్లి నవ దుర్గా నగర్‌లో కొలువై ఉన్న నవ దుర్గా మాత శోభా యాత్ర గురువారం అంగరంగ వైభవంగా కొనసాగింది. శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా టాకా సంధి నుండి డప్పుచప్పులు, చిన్నారుల వేషధారణలతో అమ్మవారి శోభాయాత్ర ప్రారంభమై స్థానిక తహసీల్ చౌరస్తా నుండి, రాం బజార్, కొత్త బస్టాండ్, మీదుగా గోవిందుపల్లి నవదుర్గా పీఠ క్షేత్రం వరకు శోభాయాత్ర నిర్వహించారు. చిన్నారులతో వివిధ వేషధారణ, మహిళలు మంగళహారతులతో, విద్యార్థులు కోలాటాలు ఆడుతూ నృత్యాలు సందడి చేశారు. బతుకమ్మ పాటలతో చిన్నారులు, మహిళలు పెద్ద సంఖ్యలో భక్తిశ్రద్ధలతో భవాని దీక్షపరుల మధ్యన అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం దేవాలయంలో నవరాత్రోత్సవాలను వేద బ్రాహ్మణుల మంత్రోత్సరణల మధ్య కలశ స్థాపన ప్రత్యేక పూజ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో నవ దుర్గా సేవా సమితి సభ్యులు, అర్చకులు, భక్తులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరిస్తా
## - ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరిస్తా అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా బాయిల్డ్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న వడ్లకు 500 బోనస్ ప్రజలకు సన్న బియ్యం పంపిణీ అభినందనీయం అన్నారు.2024-25 ఖరీఫ్ సీజన్లో సీఎంఆర్ ధాన్యం సేకరణ విషయం లో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సన్న బియ్యం పంపిణీ విషయం లో రైస్ మిల్లర్లకి ఎదురయ్యే సమస్యలు వాటి త్వరిత గతిన పరిష్కారం గురించి ఎమ్మెల్యేకు వినతి పత్రంలో విన్నవించగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్,ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నవీన్ రావు,చెన్న కేశవ్,శ్రీనివాస్ రావు,మధు,సుధాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రత్నాకర్ రావు విగ్రహ ఆవిష్కరణకు తరలిరండి

**సూర్య -కోరుట్ల**

దివంగత నాయకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు కాంస్య విగ్రహ ఆవిష్కరణ కు కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ పశు వైద్య కళాశాల వేదిక వద్దకు ఉదయం 11 గంటలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పిలుపునిచ్చారు. పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువాడి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుచు కోరుట్ల ప్రాంతఅభివృద్ధి కి జువ్వాడి రత్నాకర్ రావు చేసిన కృషి వెలకట్టలేనిదని అన్నారు. ఈ విగ్రహఆవిష్కరణ కోసం మంత్రులు,ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు హాజరు అవుతున్నారని పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావలసిందిగా కోరారు. కార్యక్రమం అనంతరం పట్టణంలోని ముక్క స్ ఫంక్షన్ హాల్లోపార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజలతొ సమావేశంఉంటుంది అని కృష్ణారావు పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరమాండ్ల సత్యనారాయణ,రిజ్వాన్ పాల్గొన్నారు.

# మండలానికి ఎస్డిఆర్ఎఫ్ నిధులు మంజూరు

**సూర్య - కథలాపూర్**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టుల మరమ్మత్తుల కోసం పది లక్షల ఎస్డిఆర్ఎఫ్ నిధులు మంజూరు ఆయినట్లు గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టు ల మరమ్మత్తులకు నిధుల మంజూరు కు కృషి చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు కృతజ్ఞతలు తెలిపారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

శుక్రవారం 4 అక్టోబర్ 2024 5

# కొలువుదీరిన దుర్గామాతలు

**సూర్య జూలపల్లి**



శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని గురువారం దుర్గామాతలు కొలువుదీరాయి. మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర దేవాలయంలో,రావుల మల్లికార్జున,భక్త హనుమాన్ దేవాలయం ప్రాంతాల్లో దుర్గామాతలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు .భక్తులు భవానీ దీక్షలను స్వీకరించారు. శ్రీ రాజరాజేశ్వర దేవాలయ అర్చకులు ఉద్దండ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఆలయంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో 16వ శరన్నవరాత్రుల ఉత్సవాలు జరుపుకోవడం అభినందనీయమని కొనియాడారు. భక్తితో కొలిచిన భక్తులకు కొంగు బంగారంగా అమ్మవారి ఆశీస్సులు లభించినట్లు తెలిపారు. శరన్నవరాత్రుల విశిష్టత గురించి తెలియజేస్తూ నవ అంటే తొమ్మిది,కొత్త అనే సమానార్థాలు వస్తాయని,కానీ పురాణాల్లో నవ అంటే పరమేశ్వరుడని నిర్గయ సింధువు తెలుపుతుందన్నారు.అలాగే రాత్రి అంటే పరమేశ్వరి అని అర్థం కనుక నవరాత్రులు అంటే పార్వతీ పరమేశ్వరులని అర్థమన్నారు. నవరాత్రి వ్రతమంటే పార్వతీ పరమేశ్వరుల, శివభక్తుల, ప్రకృతి పురుషుల ఆరాధన లేక వ్రతం, పూజ అనే అర్థం వస్తుందని పేర్కొన్నారు. జగన్మాత రాత్రి రూపిణి,పరమేశ్వరుడు పగలు,జగజ్జనని ఆరాధనే రాత్రివ్రతం అన్నారు.రాత్రి దేవియే మహాకాళి,మహాలక్ష్మి, మహాసరస్వతి రూపనామాలతో దుర్గామాత పూజింపబడుతుందన్నారు. ఈ తొమ్మిది రోజుల పాటు ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజించి అమ్మవారిన కృపకు పాత్రులు కావాలని, ఆయురారోగ్యాలతో అలరారాలని ఆకాంక్షించారు. గణేష్ యూత్ సభ్యులు అందె శివప్రసాద్,మడ్లపల్లి శ్రీనివాస్, పాతకుల అనిల్ కుమార్, కొండ రాంప్రసాద్, తుమ్మ సతీష్, అమరగాని హరీష్,గీస సురేష్, కరుణాకర్, వైద్య నందకిషోర్, వేముల, వెంకటేష్,సాగర్,కొండ శివ కృష్ణ,పాతకుల రమేష్, రాజు,ఓదెలు,అమరగాని సాయికుమార్,పిట్టల జనార్ధన్, కొంపల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ భూ సమస్యలు సకాలంలో పరిష్కరించాలి

**- ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలి - అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మండలంలోని పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను సకాలంలో పరిష్కరించాలని , అదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ శ్రీరాంపూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలు ,భూసేకరణ, వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలన్నారు.మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. కార్యాలయానికి వచ్చిన అదనపు కలెక్టర్ ను తాహసిల్దార్, డిటి లు బోకే అందించి స్వాగతం పలికారు.ఈ సమావేశంలో మండల తహసిల్దార్ ఎండి వకీల్ , నాయబ్ తాహసిల్దార్ గర్రెపల్లి శంకర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమైన సమాజం కోసం పాటుపడుదాం

**-ఓసీపీ-1 లో ఘనంగా స్పెషల్ క్యాంపెయిన్ 4.0 -జీఎం నరేంద్ర సుధాకర్ రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆరోగ్యమైన సమాజం కోసం పాటుపడుదామని ఆర్జీ-3 జీఎం నరేంద్ర.సుధాకర్ రావు అన్నారు. భారత ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు బొగ్గు పరిశ్రమలలో పరిశుభ్రత పాటించాలనే తలంపుతో స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమాన్ని గురువారం ఓసీపీ-1 ప్రాజెక్టులో ఆయన ప్రారంభించారు. సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఈ కార్యక్రమం అక్టోబర్-2 వ తేదీ నుండి ఘనంగా జరుగుతుందని అన్నారు.మహాత్మా గాంధీ స్వాంతంత్ర్యం కంటే పరిశుభ్రత ముఖ్యం అనేవారని జీఎం సుధాకర్ రావు గుర్తు చేశారు. దీనిని అనుసరించి మన భారత ప్రభుత్వం స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమాన్ని 30 రోజుల పాటు నిర్వహిస్తుందని అన్నారు. దీని ద్వారా బొగ్గు పరిశ్రమలలో అవగాహన తీసుకువచ్చి పరిశుభ్రమైన పని స్థలాలు, ఆహ్లాదకరమైన వాతావరణం, పరిశుభ్రమైన పరిసరాలు నిర్మించుకుంటే అవే అభివృద్ధికి పునాదులవుతాయన్నారు. ఇవే ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ తమ పరిధిలో శుభ్రత పాటిస్తూ, పరిసరాలను కూడా శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని హితవు పలికారు. స్వచ్ఛతా అనేది మన జీవన విధానంగా మారాలని అన్నారు. ప్రతి వ్యక్తి పరిశుభ్రత పాటించినట్లైతే తన కుటుంబంతో పాటు ఆ సమాజం / గ్రామం కూడా పరిశుభ్రంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడు మనసు కూడా ఆహ్లాదకరంగా ఉంటుందని, పనిలో కూడా శ్రద్ధ పెరిగి ఎలాంటి పొరపాట్లకు ఆస్కారముండదని అభిప్రాయపడ్డారు. దీనిలో ఓసీపీ-1 బేస్ వర్క్ షాప్ నందు స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమంలో ముందుగా ఓసీపీ-1 బేస్ వర్క్ షాప్ లో మొక్కలు నాటారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రపరిచారు. ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ నాలజల. రాధాకృష్ణ మాట్లాడుతూ... ఈ 15 రోజులే కాకుండా ప్రతి రోజు కూడా పరిశుభ్రతను విధిగా ఆచరించాలని, తమ ఇంటిలో, ఆఫీసులో ఈ స్వచ్ఛ్ కార్యక్రమాన్ని చేపట్టి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.రాధా కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం గుంజపడుగు.రఘుపతి, మేనేజర్ ఉదయ్ హరిజన్, ఐఎన్టియూసి పిట్ సెక్రెటరీ ఎనగందుల.సదానందం, జక్కుల దామోదర్ రావు, ఏఐటియూసి పిట్ సెక్రెటరీ నక్క. రమేష్,అనుమాట్ల. శ్రీనివాస్, ఏరియా ఎన్విరాన్మెంట్ అధికారి పార్థిరెడ్డి.రాజా రెడ్డి, సివిల్ డివైఎస్ఈ పెద్దడ.రాజేంద్ర ప్రసాద్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఫారెస్ట్ అధికారి కళ్యాణ్, ఓసీపీ-1 ఎన్విరాన్మెంట్ అధికారి కోలాగుర. కిషన్, బేస్ వర్క్ షాప్ హెచ్ఓడి జివి సత్యనారాయణ, సంక్షేమ అధికారి సాయి కృష్ణ ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గాయత్రి లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పూలతో దేవుడిని పూజించే ఇలలో..ఆ పూలనే దైవంగా కొలిచే బతుకమ్మ పండుగ సంబరాలను గాయత్రి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గురువారం స్థానిక గాయత్రి జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.గాయత్రి విద్యాసంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ బతుకమ్మ పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీ కుమార్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

## ఎంపిడివో, ఎంపివో కు జ్ఞాపికలు అందించిన పంచాయతీ కార్యదర్శులు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని కాసులపల్లి గ్రామపంచాయతీకి పెద్దపల్లి ఎంపీడీవో ఘనుకోట శ్రీధర్, ఎంపివో ఫయాజ్ లు రాగా పంచాయతి కార్యదర్శి లు జ్ఞాపిక ను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాసులపల్లి పంచాయతీ కార్యదర్శి అహ్మద్ పాషా, కాపులపల్లి పంచాయతీ కార్యదర్శి అంజద్ పాషా పాల్గొన్నారు.

## ఉరివేసుకుని ఆత్మహత్య

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని రాఘవపూర్ గ్రామనికి చెందిన కుర్మ రాం ప్రసాద్ (28 ) బుధవారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతుడు రాం ప్రసాద్ మేషన్ పని చేసుకొని జీవిస్తున్నాడు. నాలుగు సంవత్సరాల క్రితం పెండ్లి అయింది. పిల్లలు లేరు, భార్య ప్రణవి, రెండు నెలల క్రితము డెంగీ జ్వరముతో మృతి చెందగా అప్పటి నుండి మృతుడు తీవ్ర మనో వేదనకు గురి అయ్యాడు. మద్యానికి బానిసై జీవితం పై విరక్తి చెంది ఉరి వేసుకొని ఆత్మ హత్య కు పాల్పడినట్లు తెలిపారు. మృతుని తండ్రి కుర్మ రమేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బసంత్ నగర్ ఎస్సై స్వామి తెలిపారు. మృతునికి తల్లి లక్ష్మి తో పాటు తమ్ముడు శివ శంకర వరప్రసాద్ ఉన్నారు.

## ఓసీపీ-1 క్యాంటీన్ ను తనిఖీ చేసిన జీఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్టు లోని క్యాంటీన్ ను గురువారం జీఎం నరేంద్ర. సుధాకర్ రావు తనిఖీ చేశారు. క్యాంటీన్ లో సమస్యల పై అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు క్యాంటీన్ శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని పేర్కొన్నారు. జీఎం వెంట ప్రాజెక్ట్ ఆఫీసర్ నాలజలా రాధాకృష్ణ, ఎస్ఓటు జీఎం గుంజపడుగు.రఘుపతి, మేనేజర్ ఉదయ్ హరిజన్, ఐఎన్టియూసి పిట్ సెక్రెటరీ ఎనగందుల .సదానంద ం, జక్కుల దామోదర్ రావు, ఏఐటియూసి పిట్ సెక్రెటరీ నక్క. రమేష్,అనుమాట్ల. శ్రీనివాస్, ఏరియా ఎన్విరాన్మెంట్ అధికారి పార్థిరెడ్డి. రాజా రెడ్డి, సివిల్ డివైఎస్ఈ పెద్దడ.రాజేంద్ర ప్రసాద్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఫారెస్ట్ అధికారి కళ్యాణ్, ఓసీపీ-1 ఎన్విరాన్మెంట్ అధికారి కోలాగుర. కిషన్, బేస్ వర్క్ షాప్ హెచ్ఓడి జివి సత్యనారాయణ, సంక్షేమ అధికారి సాయి కృష్ణ ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**సూర్య మంథని రూరల్**



తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ ఎఫ్ ద్వారా మంథని మండలంలోని నాగేపల్లి గ్రామానికి చెందిన కొలకాని పద్మ కు రూ.2,50,000 ఎల్ ఓ సి మంజూరి ఇప్పించారు. నియోజకవర్గంలోని మంథని మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన కొలకని పద్మ కు బ్లడ్ ఇన్ఫెక్షన్ కి సంబంధించి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త వీరికి 2 లక్షల 50 వేల ఎల్ ఓ సి మంజూరు చేయించి, మంత్రి శ్రీధర్ బాబు గారి ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెక్కును అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# 2030 నాటికి తెలంగాణ లక్ష్యం 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ

**- గ్రీన్ ఎనర్జీలో పెద్ద సంఖ్యలో పవర్ కన్వర్టర్లు సెమీ కండక్టర్ల ఆవశ్యకత**

**- జపాన్ లో రోహ్మా కంపెనీ సెమీకండక్టర్ల విభాగాన్ని పరిశీలించిన**

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్రంలో 2030 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ఎనర్జీని ఉత్పత్తి చేయాలన్న లక్ష్యంగా పెట్టుకొని ముందుకు పోతున్నామని, ఈ నేపథ్యంలో సెమీకండక్టర్ల పరిశ్రమలకు ఇక్కడ మంచి అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. జపాన్ పర్యటనలో భాగంగా ఆయన గురువారం క్యోటో నగరానికి సమీపంలో ఉన్న ప్రముఖ సెమీకండక్టర్ల పరిశ్రమ రోహ్మాను సందర్శించి నిర్వాహకులతో మాట్లాడారు. ఆయనకు రోహ్మా కంపెనీ ప్రెసిడెంట్ ఇనో, కంపెనీ ఉన్నతాధికారులు తకహసి, అండో, కాత్సునో, తనాక తకాషీ తదితరులు స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో భిన్న రంగాల్లో సెమీకండక్టర్ల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. అంతకు ముందు రోహ్మా సంస్థ ఉన్నతాధికారులు వర్చువల్ రియాలిటీ ద్వారా ప్రపంచంలో వివిధ దేశాల్లో తమకు గల సెమీకండక్టర్ల పరిశ్రమలను, అక్కడి ఉత్పత్తి ప్రక్రియలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి, రాష్ట్ర ఉన్నతాధికారులకు వివరించారు. భారతదేశంలో ఇప్పటికే మూడు చోట్ల తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని, తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుకు కల్పిస్తున్న సౌకర్యాలు వ్యాపార అభివృద్ధికి అనుకూలంగా ఉన్నందున ఇక్కడ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. సాయంత్రం క్యోటో నగరానికి సమీపంలో ఉన్న పానాసోనిక్ కంపెనీ కార్యాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి ఆ కంపెనీ ప్రెసిడెంట్ నబి నకానీషితో ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల గురించి వివరిస్తూ తాము ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఈవీ వాహనాలకు సంబంధించిన బ్యాటరీలు సరఫరా చేస్తున్నామని భారతదేశంలో కూడా ఒక ప్లాంట్ కు యూజర్లుగా ఉన్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఈవి వాహనాల సంఖ్య పెరుగుతుందని ఆర్టీసీ బస్సులు కూడా పూర్తి ఈవి వాహనాలుగా చేయాలని సంకల్పించాము కనుక పానాసోనిక్ వారు తెలంగాణలో ప్లాంట్ ఏర్పాటు చేయవచ్చని ప్రభుత్వం ద్వారా పూర్తి సహకారం అందిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.

**డిప్యూటీ సీఎం భట్టికి బౌద్ధ గురువు ఆశీర్వచనాలు:** క్యోటో నగరానికి సమీపంలో ఉన్న టోజీ బౌద్ధ ఆలయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర ఉన్నతాధికారులు గురువారం ఉదయం సందర్శించారు వారికి బౌద్ధ గురువు ఆశీర్వచనాలు పలికారు. తెలంగాణలో అనేక బౌద్ధ క్షేత్రాలు ఉన్నాయని వాటిని సందర్శించడానికి రావాలని బౌద్ధ గురువు ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కోరారు. ఈ పర్యటనలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ ఎన్.బలరాం, ఈ కార్యక్రమంలో జపాన్ లోని భారత రాయబార కార్యాలయానికి చెందిన అధికారులు చంద్రు, భన్సల్, కమలేష్ కూడా పాల్గొన్నారు.

## ఉచిత అల్పాహార వితరణ ప్రారంభించిన మున్సిపల్ కౌన్సిలర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



దేవి శరన్నవరాత్రులు పురస్కరించుకొని గాంధీ నగర్ లోని తుల్జా భవాని మండపం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత అల్పాహార వితరణ శిబిరాన్ని స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ గుండ్లపల్లి నీరజ పూర్ణచందర్ ప్రారంభించారు. శ్రీ బాలా త్రిపుర సుందరి ట్రేడర్స్ అండ్ కిరాణం వారి సౌజన్యంతో నవరాత్రులలో ప్రతిరోజు ఉదయం భక్తులకు ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమం జరుగుతుందని ఈ సందర్భంగా కౌన్సిలర్ నీరజ పూర్ణచందర్ వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్, బాలా త్రిపుర సుందరి ట్రేడర్స్ యజమానులు పీసు మల్లారెడ్డి, బొందుగుల మహేశ్వర్, పోల రజనీకాంత్ తోపాటు స్థానికులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా...ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలు, యువతులు, చిన్నారులు బతుకమ్మ వేడుకల సందర్భంగా పూలు, బతుకమ్మ పువ్వుతో బతుకమ్మ ను ఏర్పాటు చేసి ఉల్లాసంగా, ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ఎమ్మెల్సీ అభ్యర్థి డా వి.నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రానున్న కరీంనగర్ అదిలాబాద్ నిజాంబాద్ మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో తనకు అవకాశం ఇవ్వాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి కోరారు. గురువారం కరీంనగర్ పట్టణంలో పలు ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలతో పాటు విద్యుత్ భవన్‌లో పలువురు విద్యుత్ ఉద్యోగులను కలిసి తనకు మద్దతు తెలిపారని కోరారులి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళల కృషి చేస్తానని , పట్టభద్రులకు ప్రభుత్వానికి వారధిగా ఉండి ఉద్యోగ విద్యారంగ సమస్యల పై పోరాడుతానని వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో పలువురు కరాస్పడేంట్లు ఉపాధ్యాయులు ఉద్యోగులు తదితరు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు నాయకులంతా కలిసికట్టుగా కృషి చేయాలి

**- వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు నాయకులంతా కలిసికట్టుగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు సూచించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలకు అన్ని రకాలుగా సిద్ధం కావాలని పేర్కొన్నారు. గురువారం కరీంనగర్‌లోని 11వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్మదా నర్సన్న ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెలిచాల రాజేందర్ రావు వెళ్లారు. సందర్భంగా కాంగ్రెస్ నేతలతో సమావేశమయ్యారు. అనంతరం వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ నేతలు సిద్ధం కావాలని సూచించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేయాలని పేర్కొన్నారు. పార్టీ అభ్యర్థులు గెలుపెందేలా కష్టపడి పనిచేయాలని సూచించారు. వెలిచాల రాజేందర్ రావును కార్పొరేటర్ ఆకుల నర్మద నరసన్న శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో టిపిసిసి కార్యదర్శి వైద్యుల అంజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఉప్పుల అంజనీ ప్రసాద్, కర్ర రాజశేఖర్, మల్లికార్జున రాజేందర్, పొన్నం సత్యం, కార్పొరేటర్ ఆర్ష కిరణ్ మల్లేషం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, చక్రధర్ రావు, పొన్నం శ్రీనివాస్, రమణ, దేవేందర్ పటేల్, 11వ డివిజన్ ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షులు పిట్టల లింగయ్య, కరీంనగర్ పట్టణ ముదిరాజ్ సంఘం కొలకాని నర్సయ్య, కన్నం అంజికుమార్, కొమ్మ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## శవం కోసం పోలీసుల ముమ్మర గాలింపు

**సూర్య - కథలాపూర్**



దుంపేట వరద కాలువలలో పడి గల్లంతైన చింతకుంట గ్రామానికి చెందిన మల్లేశం శవం కోసం పోలీ సుల ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. మృతుని అన్న రాజ మల్లేశం మా తమ్ముడు మల్లేశం కనబడడం లేదని బుధవారం ఇచ్చినా పిర్యాదు మేరకు ఎస్సై నవీన్ కుమార్ ఆద్వర్యంలో వరద కాలువలో తెప్పల సహాయంతో వేతికించారు. దుంపేట గ్రామ శివారు వరద కాలువ వద్ద మృతుని ద్విచక్ర వాహనం పడి ఉండడంతో కాలువలో పడి గల్లంతై ఉంటాడని ఘటన స్థలం నుండి రాంపూర్ పంపు హౌస్ వరకు వేతికించిన శవం దొరకలేదని ఎస్సై తెలిపారు.

## పేకాట రాయుల్ల అరెస్ట్

**సూర్య ముస్తాబాద్**

మండలములోనీ లింగంకుంట ప్రాంత శివారులో పేకాట ఆడుతున్న వారిలో ముగ్గురిని పట్టుకుని అరెస్ట్ చేశారు.ఒకరు పారిపోయారు. రెండు మొబైల్ ఫోన్లు,మూడు బైకులు,7800 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై గణేష్ తెలిపారు.

## బాన్సువాడలో విగ్నేశ్వర షాపింగ్ మాల్ ప్రారంభం

**- ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం, రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని తాడ్కోల్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన విగ్నేశ్వర షాపింగ్ మాల్ గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మాజీ స్పీకర్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు ముఖ్య అతిధులుగా హాజరై షాపింగ్ మాల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా షాపింగ్ మాల్ యజమాని గణేష్ మాట్లాడుతూ పట్టు, ఫ్యాన్సీ, హై-ఫ్యాన్సీ, చుడీదార్స్, వెస్టన్‌వేర్, మెన్స్ బ్రాండెడ్, కిడ్స్ వేర్, ఎథినిక్ వేర్‌లను అందుబాటులో ఉంచుతూ, సరసమైన ధరలకే కుటుంబంతో సహా అందరు మెచ్చే



నచ్చే దుస్తులతో పాటు మార్కెట్ ధరలకన్నా స్పెషల్ డిస్కొంట్లు ఇవ్వను న్నట్లు తెలిపారు. కావున బాన్సు వాడ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## విశ్రాంత ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి

**- సీనియర్ సివిల్ జడ్జి రాధిక జస్వాల్**

**సూర్య సిరిసిల్ల టౌన్**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,మానేరు స్వచ్ఛంద సంస్థ,తెలంగాణ ప్రైవేట్ హాస్పిటల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.సిరిసిల్ల విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగ సీనియర్ సివిల్ జడ్జి రాధిక జస్వాల్ ప్రారంభించారు.విశ్రాంత ఉద్యోగులు ఎప్పటికప్పుడు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, న్యాయపరంగా ఏ సమస్య ఉన్న జిల్లా న్యాయ సేవాధికారి సంస్థను కలవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో సుమారు 200 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందుల పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆర్.రమేష్,ప్రధాన కార్యదర్శి జైల్ సింగ్,మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చింతోజి భాస్కర్, న్యాయవాదులు మల్లేశం, ఆడెపు వేణు,కీసరి శ్రీనివాస్,విశ్రాంత ఉద్యోగుల సంఘం బలరాం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా కొత్తపల్లి లోని ఆల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినిలచే అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వ హించారు. తీరొక్క పూలతో అందంగా బతుక మ్మలను పేర్చి, గౌరమ్మలను తయారుచేసి భక్తిశ్రద్ధలతో బతుకమ్మ ఆటలు ఆడారు. కళాశాల ప్రాంగణం పండగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేం దర్ రెడ్డి హాజరై, మాట్లాడుతూ దేవతలను పూలతో పూజిస్తారని అదే పూల ను దేవతలుగా పూజించే గొప్ప సంస్కృతి మనది అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మన పండుగలకు ప్రత్యేక గుర్తింపు ఉందని పలు దేశాల్లో మన సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ ఉత్సాహంగా పాల్గొంటున్నారని ,మన పండుగల యొక్క విశిష్టతను తెలిపేందుకు విద్యార్థుల్లో నూతనత్తేజాన్ని నింపేందుకు విద్యాసంస్థల్లో బతుకమ్మ ఉత్సవాల నిర్వహించడం జరుగు తుందని అన్నారు. మహిళలకు అత్యంత ప్రీతిపాత్రమైన పండుగ బతుకమ్మ పండుగ అని తొమ్మిది రోజుల పాటు ఆధ్యాత్మికతతో ప్రత్యేక వాతావరణాన్ని కల్పిస్తారని తెలిపారు. అంతకుముందు సాంప్రదాయాలను పాటిస్తూ జ్యోతి ప్రజ్వలన చేసి దుర్గామాతకు పూజా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భం గా విద్యార్థినిలు అత్యంత భక్తిశ్రద్ధలతో బతుకమ్మ ఆటలు ఆడారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన నియామకం

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

యైటింక్లైన్ కాలనీ పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడుగా సారయ్య నాయక్ నియామకం అయ్యారు.తన నియామకానికి సహకరించిన ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండెటి రాజేష్, మారెల్లి రాజిరెడ్డి, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

# కొండా సురేఖ దిష్టిబొమ్మ దగ్ధానికి ఎత్నించిన బిఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్న పోలీసులు

**సూర్య సిరిసిల్ల టౌన్**

దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కేటీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడానికి నిరసిస్తూ సిరిసిల్లాలో భారత రాష్ట్ర సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కొండ సురేఖ దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.పవిత్ర దేవాదాయశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కొండ సురేఖ అధికార దాహంతో మాజీ మంత్రి కేటీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ సిరిసిల్ల భారత రాష్ట్ర సమితి మహిళ విభాగం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు.అంబేద్కర్ చౌరస్తా రోడ్డుపై బైఠాయించి కొండ సురేఖకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కొండ సురేఖ దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.దీంతో కొద్దిసేపు తోపులాట చోటుచేసుకుంది అనంతరం



అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌక్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. కొండా సురేఖ ఫ్లెక్సీని తగలబెట్టే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి మాట్లాడుతూ పవిత్రమైన పదవిలో ఉన్న కొండ సురేఖ తోటి మహిళా అని కూడా చూడకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. కొండ సురేఖ తెలంగాణ ఉద్యమంలో ఏనాడు కూడా పాల్గొనలేదని అలాంటి ఆమెకు కేటీఆర్ గురించి కేటీఆర్ చేసిన సేవల గురించి ఏం అర్థం అవుతాయని ప్రశ్నించారు. దేశంలోనే ఒక గుర్తింపు పొందిన వ్యక్తిగా కేటీఆర్ కొనసాగుతున్నాడని అలాంటి నాయకుని పట్టుకొని లేనిపోని అబండాలు వేసి మహిళా లోకాన్ని కించపరిచే విధంగా కొండ సురేఖ మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు.ఇంకొకసారి కేటీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని జిందం కళా చక్రపాణి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చేరాల స్వాతి,బత్తుల వనజ,గడ్డం లత,దిడ్డి మాధవి,వనజ రెడ్డి,లక్ష్మి,దూస ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో కోలువుదీరిన దుర్గామాత

**సూర్య రుద్రంగి**



దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రుద్రంగి మండలంలోని పలు గ్రామాలలో దుర్గామాత విగ్రహాలను గురువారం ప్రతిష్టించారు.రుద్రంగి మండల కేంద్రంతో పాటు మానాల, తదితర గ్రామాలలో గ్రామపంచాయతీ, యువజన సంఘాల ఆధ్వర్యంలో దుర్గామాతలను ప్రతిష్టించారు.రుద్రంగి మండల కేంద్రంలోని మహాలక్ష్మి, ఇందిరా చౌక్, అంబేద్కర్ వీధిలోని దుర్గమ్మకు యూత్ ఆధ్వర్యంలో దుర్గామాతను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. మొదటిరోజు అమ్మవారు దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామాలలో దుర్గామాతలను డప్పుచప్పుల్ల మధ్య ఊరేగించిన అనంతరం మండపాల్లో ప్రతిష్టించారు. గ్రామాలలో దుర్గాదేవిని నెలకొల్పి సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో నాయకులు, కమిటీ సభ్యులతో పాటు మహిళలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# అనారోగ్యం భరించలేక యువకుడు ఆత్మహత్య

**సూర్య గంభీరావుపేట**



అనారోగ్యం షుగర్ వ్యాధి భరించలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన శనిగరపు జీవన్ (31) గత కొద్ది కాలంగా షుగర్ వ్యాధితో అనారోగ్యానికి గురై బాధపడుతున్నాడు. ఎన్ని ఆసుపత్రులలో చికిత్సలు తీసుకున్నా షుగర్ తగ్గకపోవడంతో జీవితం పై విరక్తి చెంది గురువారం ఉదయం తాళ్ల ఎల్లమ్మ ఆలయ సమీపంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న మృతుడి తండ్రి శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ జె.శివకుమార్ తెలిపారు.

## వెంకట్రావుపల్లి వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు

**- ఎస్సై పృథ్విదర్ గౌడ్**

**సూర్య బోయినపల్లి**



కరీంనగర్ నుండి సిరిసిల్ల వెళ్లే ప్రధాన రహదారిలో రోడ్డు ప్రమాదల నివారణకు రేడియం స్టిక్కర్ డివైడర్ కు అంటించిన పోలీసులు. బోయినపల్లి ఎస్సై పృథ్వీధర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం వెంకట్రావుపల్లి బస్టాండ్ వద్ద రోడ్డు ప్రమాదాలు తరచుగా జరుగుతున్నందున రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటు చేసి రేడియం స్టిక్కర్ అంటించి సూచికలు ఏర్పాటు చేశారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో ఇట్టి చర్యలు చేపట్టడం జరిగినదని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్త వహించాలని ఎస్సై పృధ్విధర్ గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రభుత్వ విప్ ఆది పరామర్శ

**సూర్య వేములవాడ**



తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి ఇటీవల మరణించగా, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి నివాసానికి చేరుకొని పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**- అన్యువల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభించిన ఎస్ శ్రీనివాసరావు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



క్రీడలతోనే మానసిక ఉల్లాసం పెంపొందుతుందని 17వ బెటాలియన్ కమాండెంట్ ఎస్ శ్రీనివాసరావు అన్నారు. సిరిసిల్ల పట్టణం సరదాపూర్ లోని 17వ పోలీస్ బెటాలియన్ లో గురువారం ఆయన పోలీస్ అన్యువల్ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో ఉండే పోలీసులకు క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. తెలంగాణ స్టేట్ పోలీస్ బెటాలియన్స్ అడిషనల్ డీజీపీ సంజయ్ కుమార్ జైన్ ఆదేశాల మేరకు ఈ స్పోర్ట్స్ మీటింగ్ నిర్వహిస్తున్నామని వెల్లడించారు.ఈనెల మూడు నుండి ఆరవ తేదీ వరకు జరిగే స్పోర్ట్స్ మీట్‌లో క్రికెట్, జవాలెన్ త్రో, షాట్ పుట్, కబడ్డీ, తగ్ ఆఫ్ వార్ లాంగ్ జంప్, హై జంప్,5కి.మీ,రన్నింగ్, 100 మీటర్స్ రన్నింగ్,క్యారం బోర్డు, చెస్, షటిల్,వాలీ బోల్ లాంటి గేమ్స్ వుంటాయని తెలిపారు. స్పోర్ట్స్ మీట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వారికి స్పోర్ట్స్ మీట్ చివరి రోజున బహుమతులు అందచేయడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండంట్లు సాంబశివరావు, రాందాసు, ఉదయ భాస్కర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర ప్రమీల గారు,ఆర్.ఐ లు శ్రీ పి.నారాయణ గారు, బి. శ్రీధర్, బి . శ్రీనివాస్, పి.శ్రీనివాస్, సి.హెచ్ నేమాజీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ వైశ్య సంఘ ఎన్నికలలో ఎర్ర శ్రీనివాస్ విస్తృత ప్రచారం

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘ ఎన్నికల సందర్భంగా ఎర్ర శ్రీనివాస్ విశ్రుత ప్రచారం పట్టణంలోని మార్కెట్ ఏరియా జాతర గ్రౌండ్ టెంపుల్ ఏరియాలో ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల సమయంలో వచ్చే నాయకులు కాకుండా ఎప్పుడు ప్రజలలో వుండే వారిని గెలిపించామని ఓటర్లను అభ్యర్తించారు.

# వయో వృద్ధుల సంక్షేమానికి కృషి

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



వృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. వయో వృద్ధుల వారోత్సవాల సందర్భంగా స్త్రీ శిశు వయోవృద్ధుల దివ్యాంగుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని వయో వృద్ధుల ఆశ్రమాల్లో చెస్, క్యారం, లూడో ఆటల పరికరాలు, డీటీహెచ్ అందుబాటులో ఉంచామని, వారిని తీర్థ యాత్రలు, విహార యాత్రలకు, సినిమాలకు తీసుకెళ్తున్నమని వివరించారు. జిల్లాలోని రెండు ప్రభుత్వ, నాలుగు ప్రైవేట్ ఆశ్రమాల్లో మొత్తం మంది ఉన్నారని వెల్లడించారు. తమ పేరిట ఉన్న ఆస్తి, ఇతరాలు మొత్తం పిల్లలకు ఇవ్వకూడదని, తమ కూడా పెట్టుకోవాలని సూచించారు. వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది టోల్ ఫ్రీ నెంబర్లను సద్వినియం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇలాంటి ఇబ్బందులు ఎదురైనా సంబంధిత అధికారులను, పోలీసు వారిని, వైద్యాధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు."తల్లి దండ్రుల మరియు వయో వృద్దుల పోషణ సంక్షేమ చట్టం, 2007" ప్రభుత్వం తీసుకువచ్చిందని, 14567 అనే టోల్ ఫ్రీ నెంబరును ప్రవేశపెట్టిందని వివరించారు. ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 8 గంటల వరకు తెలిపారు.అనంతరం పలువురు వృద్ధుల ఆశ్రమాల బాధ్యులను సన్మానించారు. ఇక్కడ జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, ఏఎస్పీ చంద్రయ్య, జిల్లా వైద్యాధికారి వసంత రావు, ఆయాశాఖల అధికారులు, పలు ఆశ్రమాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలో సీఎం సహాయనిధి నుండి మంజూరైన 5 చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రామ మోహన్ రెడ్డితో పాటు నాయకులు గురువారం లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన 5గురు లబ్ధిదారులకు 1లక్ష 65వేల రూపాయల చెక్కులను అందించడం జరిగిందన్నారు. పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని, నిరుపేదలు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆర్ధికంగా కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరువతో ఈ సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరైయ్యాయని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులు చెలుకల తిరుపతి, తర్రె మనోహర్, ఎర్రం గంగ నర్సయ్య, గండి నారాయణ, పల్లి గంగాధర్, దాసరి గంగరాజం, పరంధాంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సంక్షిప్త పునరీక్షణపై ఆర్డీవో సమావేశం

**సూర్య వేములవాడ**



వేములవాడ అసెంబ్లీ నియోజక వర్గంకి సంబంధించిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమం-2025పై ఆర్డీవో ఎస్ రాజేశ్వర్ గురువారం సమావేశమును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి సర్వే పూర్తి అయిందని తెలిపారు. సర్వేలో వచ్చిన ఫారం-6, 7, 8 ల వివరాలను గురించి చర్చించారు. మరణించిన ఓటర్ల, డూప్లికేట్ ఓటర్ల తొలగింపు గురించి వివరించారు. అదే విధంగా పోలింగ్ కేంద్రాల లోకేషన్ల మార్పిడి, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు. అదేవిధంగా మెదక్ - నిజామాబాద్ - అదిలాబాద్ - కరీంనగర్ నియోజకవర్గానికి సంబం ధించి శాసన మండలి పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం ఎన్నికల కోసం ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. నవంబర్ 1 నాటికి డిగ్రీ చదివి 3 సంవత్సరాలు పూర్తి కాబడిన వారు ఫారం-18 ద్వారా ఉపాధ్యాయులు ఫారం-19 ద్వారా ఓటరు నమోదుకై సెప్టెంబర్ 6లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇట్టి సమావే శమునకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పొలాస నరేందర్, వి హనుమండ్లు రామస్వామి గౌడ్, ఎలక్షన్ నాయబ్ తహసీల్దార్ బి శ్రవణ్ కుమార్‌లు పాల్గొన్నారు.

# కుల వృత్తులు ఉపాధి పొందడానికి ముఖ్యమంత్రి కృషి

## - రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## - లోయర్ మానేరు డ్యాంలో చేప పిల్లల విడుదల

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ముఖ్యమంత్రి పట్టుదల... కుల వృత్తులు ఉపాధి పొందాలని... ఆయన కృషి వల్ల నేడు చేప పిల్లల విడుదల కార్యక్రమం ప్రారంభం జరిగిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.గురువారం కరీంనగర్ లో ఫిషరీస్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ అధ్యక్షతన లోయర్ మానేరు డ్యాంలో 100 శాతం సబ్సిడీ తో చేప పిల్లల విడుదల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.లోయర్ మానేరు డ్యాంలో గంగమ్మ తల్లికి పూజలు చేసి చేప పిల్లలు మంత్రి విడుదల చేసినారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీ కొంత జాప్యం జరిగినా మాట వాస్తవం..గత కొద్ది సంవత్సరాలుగా చేప పిల్లలు పంపిణీ చేసిన వారికి బకాయిలు చెల్లించాల్సి ఉండేది..పరస్పర పిర్యాదులు విచారణ జరుగుతుండడం పాత బకాయిలు న్యాయ బద్ధంగా రావాల్సినవి ఇప్పించడం,ఇప్పుడు సప్లై చేసిన వారికి కూడా బిల్లులు త్వరగా చెల్లించాలని ముఖ్యమంత్రి చెప్పడంతోనే ఈరోజు చేప పిల్లల పంపిణీ కార్యక్రమం జరుగుతుంది అని అన్నారు.చేప పిల్లలు తింటే ఆరోగ్యానికి మంచిది..చేప పిల్లలు ఎంత ఉత్పత్తి జరిగితే అంత మత్యకారుల కుటుంబాలకు ఉపాధి దొరుకుతుంది..సప్లై కి సమందించిన సమస్య ఉంది..పాత బకాయిలు చాలా ఉన్నాయి..తెలంగాణలో మొన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బడ్జెట్ సమావేశాలో రివ్యూ చేస్తుంటే చెల్లించాల్సిన బిల్లులు 40 వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయి.75 వేల కోట్ల పనులు సంక్షన్ చేసి పెండింగ్ పెట్టారు అని అన్నారు.మానేరు లో 30 లక్షల చేప పిల్లలు కాదు 60 లక్షల చేప పిల్లల కేపసిటీ ఉంది..ఈ ప్రాంతంలో చేప పిల్లల ఉత్పత్తి లో కరీంనగర్ ఉత్తర తెలంగాణ లోనే పెద్దది..హుస్నాబాద్ లో అన్ని చెరువుల్లో కూడా చేప పిల్లలు పంపిణీ కి మూడు జిల్లాల అధికారులతో మాట్లాడి ఉపాధి కల్పించేలా చేస్తున్నాం అని అన్నారు.మోపెడ్ వాహనాలు ,ఐకెపి సంఘాల ద్వారా మార్కెటింగ్ కోసం ఆటో లు ఇస్తున్నారు..Msme పాలసీ లో తెలంగాణలోని అన్ని కుల వృత్తులను పెడుతున్నాం.కుల వృత్తుల వారికి సాంకేతిక శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పిస్తాం అని అన్నారు.

**రాష్ట్రంలో ఉన్న అన్ని చెరువుల్లో చేప పిల్లలు వేస్తున్నాం..**

కోల్డ్ స్టోరేజ్ లు పెట్టుకుంటామంటే సబ్సిడీ ద్వారా పెట్టుకోవచ్చు.. ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా ఫిష్ ఎక్స్పోర్ట్ కూడా చేసుకోవచ్చుకరీంనగర్ చేప అంటే అక్కడ కూడా ఇష్టంగా తినేలా మన ఉత్పత్తి ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మేయర్ సునీల్ రావు, ఫిషరీస్ కమిషనర్ ప్రియాంక ఆలా,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మత్య పారిశ్రామిక సంఘం జిల్లా చైర్మన్ పిట్టల రవీందర్,కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నేత వెలిచాల రాజేందర్ రావు , కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ ,హుజురాబాద్ ఇన్చార్జి వొడితల ప్రణవ్, కార్పొరేటర్లు ,పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పనులతో అధికారుల విఫల ప్రయోగం

- భిన్నంగా మారిన అంచనాలు ధరలు
- అయోమయంలో పాలకవర్గం ప్రజలు
- సొంతవారికి పనులు కట్టబెట్టే ప్రయత్నం
- కక్షపూరితంగా కాంట్రాక్టర్లపై ఒత్తిడి
- ఇంజనీరింగ్ ఉన్నతాధి కారులు ఒంటెద్దు పోకడ
- నగర పరిధి దాటి ఏర్పాట్లు
- కన్వీనర్ కాంట్రాక్టర్ల సంఘం సభ్యులు



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నగరపాలక సంస్థ కరీంనగర్లో గత కొన్నేళ్లు గా వినాయక చవితి, బతుకమ్మ , ఇతరత్రా వేడుకల సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లకు టెండర్లు పిలుస్తూ స్థానిక కాంట్రాక్టర్లచే పనులు చేయిస్తూ ఉంటారు. చాలావరకు అంచనాల కంటే భిన్నంగా అక్కడ ఉన్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఒకటి రెండు పనులు మార్పులు చేర్పులు చేసి పనులు చేయడం జరుగుతుంది కానీ మునుపెన్నడు లేని విధంగా ఈసారి బతుకమ్మ పనుల టెండర్ల విష యంలో ఇంజనీరింగ్ అధికారులు కొత్త గందం గోళానికి తెర తీశారు. బిల్లులు రాక ఆర్థిక ఇబ్బం దులలో ఉండి వినాయక చవితి పనుల టెండర్లకు దూరం ఉంటున్నామని కాంట్రాక్టర్లు తెలుపగా కమిషనర్ వారిని పిలిచి మాట్లాడి ఒక్కొక్కరికి లక్ష యాభై వేలు చెల్లిస్తామని మాట ఇచ్చి పనులు చేయించి మాట తప్పి 60000 మాత్రమే చెల్లిం చారు అందులో సగం మందికి కూడా చెక్కులు ఇవ్వకుండా మిగిలిన వారందరికీ ఆందోళన చెందిన కాంట్రాక్టర్లు అకౌంటెంట్ అధికారులను నిలదీయగా జీతాల తర్వాత ఇస్తా మని ఇదిలా ఉంటే నిన్నటి వినాయక చవితి పనుల అంచనాలలో ఉన్న ధరలకంటే 60% తక్కువ ధరలను తగ్గించి టెండర్లు పిలిచారు. అంతేకా కుండా ఇంజనీరింగ్ విభాగంలో ఒక ఉన్నతా ధికారి తన కుటుంబ సభ్యులకు పనులు ఇప్పిం చుకునే విధంగా తన ప్రాతినిధ్యం ఉన్న ఏరియాలో అంచనాలు ఒక విధంగా ఇంకో దగ్గర ఇంకో విధంగా రూపొందించి టెండర్లను పిలిచారు. గత ఏడాది కేటాయించిన బడ్జెట్ కంటే పూర్తిస్థాయి విభిన్నంగా ఈసారి అంచనాలు రూపొందించి ఇటు ప్రజలను కార్పోరేటర్లను కాంట్రాక్టర్లను విస్మయానికి గురి చేశారు. ధరలు ఎందుకు తగ్గించాలని కాంట్రాక్టర్లు అడిగితే సరైన సమాధానం చెప్పకపోగా "మీరు కాకపోతే ఇంకెవరితోనైనా టెండర్లు వేయిస్తాం ఏం చేసుకుంటారో చేసుకోండి" అంటూ బెదిరింపులకు గురి చేశారు. ఒకవైపు ఆర్థికంగా పూర్తిగా చితికిపోయిన కాంట్రాక్టర్లు ఈ పండుగ మన స్థానికతలే కదా అని ముందుకు వస్తే కాంట్రాక్టర్ల ఆత్మగౌరవాన్ని కించపరుస్తూ అది .కారులు మాట్లాడిన మాటల వల్ల కలత చెంది న కాంట్రాక్టర్లు టెండర్లు వేయడం నిలిపివేసి వేరే ఎవరు వేసినా కూడా వారిపై చర్యలు తీసుకునే విధంగా సంఘం తీర్మానం చేసింది. దాదాపు నగరపాలక సంస్థలో ఇరవై ఏళ్లుగా కొనసా గుతున్న ఈ టెండర్ల ప్రక్రియలో ఈ విధంగా ఎన్నడు జరగలేదు అధికారులు మరియు గుత్తేద ారులు పాలకవర్గం యొక్క సమన్వయంతో సాగి పోయే ఈ పనుల వల్ల ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేసేవారు కానీ ప్రస్తుతం నెలకొన్న పరిస్థి తులు అందరిని విస్మయానికి గురిచేసి పండుగ చేసుకునే నిర్వాహకుల ప్రజల కు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు కలుగుతూ ఆందోళనలో పడేశాయి. ఇలా విచిత్రంగా తీరు మార్చుకున్న ఇంజనీరింగ్ అధికారుల చేష్టల వల్ల వారి హయాంలో జరిగే చివరి పండుగ ఏర్పాట్లకు కార్పొరేటర్లు వాడలలో తిరగలేని పరిస్థితి ఏర్పడింది. దుర్గామాత ప్రతిష్టాపకులు బతుకమ్మ ఏర్పాటు చేసుకునే వారి నుండి వచ్చే ఫోన్లకు సమాధానం చెప్పలేక కార్పొరేటర్లు ఏం చేయాలో పాలు పోక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**అధికారుల తీరు కక్షపూరితంగా ఉంది**

**- దుగ్గు మహేందర్ రాకేష్**

**కన్వీనర్ కాంట్రాక్టర్ల సంఘం కరీంనగర్**

దసరా పండుగకు బిల్లులు చెల్లించి కాంట్రాక్టర్లకు బాసటగా నిలవవలసిన నగరపాలక సంస్థ చరిత్రలో మునుపెన్నడు లేని విధంగా పండుగ చెక్కులను ఆపేసి డబ్బులు లేకుండా అటు ధరలను తగ్గించి అంచనాలు మార్చేసి పని లేకుండా చేసి తీవ్రమైన మానసిక ఆందోళనకు గురి చేయడంతో కాంట్రాక్టర్లు ఎంత నిరుత్సాహంగా ఉన్నారు. బయట మెటీరియల్ సప్లయర్లకు కుటుంబ సభ్యులకు ఏమి చెప్పుకోలేక దిక్కుతోచని పరిస్థితి నెలకొల్పి బెదిరింపులకు గురిచేస్తూ కక్ష సాధిస్తున్న అధికారులపై సిడిఎంయకు ఫిర్యాదు చేస్తాం. బిల్లులు చెల్లించి ధరలు పెంచే వరకు ఈ టెండర్లు ఎవరు వేయరని నిర్ణయించుకున్నాం.



# డిజిటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డులకు కుటుంబ వివరాలు పక్కాగా నమోదు చేయాలి

## - జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన డిజిటల్ హెల్త్ కార్డుల సర్వేలో భాగంగా గురువారం జిల్లాలో సర్వే ప్రారంభమైంది. జిల్లాలో మొదటి గ్రామంగా ఎంపిక చేయబడ్డ ఒడ్డెర కాలనిలో సర్వేలో అధికారులతో కలిసి కలెక్టర్ స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డులకు కుటుంబ వివరాలు పక్కాగా నమోదు చేయాలని తెలిపారు. అనంతరం ఇండ్లలో పరిశీలిస్తూ కుటుంబం నిర్ధారణ వివరాల నమోదు ప్రక్రియను వేగవంతంగా తప్పులు లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, ఆర్డీవో మధుసూదన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అన్నను చంపిన తమ్ముని అరెస్ట్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం లో ఈ నెల 1 న నన్నపునేని విద్యాసాగర్ రాజు (35)ను తలపై రోకలి బండతో దాడి చేసి చంపిన ఇతని తమ్ముడు నన్నపనేని విక్రమ్ రాజును గురువారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పీ రఘు చందర్ తెలిపారు. జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో ఈ మేరకు నిందితున్ని అరెస్ట్ చూపారు. భూమి తగాదాలు మనసులో పెట్టుకొని రోకలి బండతో దాడి చేసి చంపినట్లు వివరించారు. నిందితుని వద్ద రోకలి బండను స్వాదీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో దర్యాప్తు చేపట్టి నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న, జగిత్యాల రూరల్ సీఐ వై.కృష్ణారెడ్డి, జగిత్యాల రూరల్ ఎస్ఐ ఎన్.సధాకర్ ను డిఎస్పి డి. రఘుచందర్ అభినందించారు.

# వైభవంగా దుర్గా భవానీ నవరాత్రోత్సవాలు

## - బ్రాహ్మీ అలంకరణలో అమ్మవారు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ మండలం నగునూర్లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో దుర్గాభవానీ నవరాత్రులు వైభవంగా ప్రారంభమైనాయి. తొలిరోజైనా గురువారం దుర్గాభవానీ అమ్మవారు బ్రాహ్మీ అలంకరణలో హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు, ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక హారతులిచ్చి పూజలు నిర్వహించారు. కలశస్థాపన, చతుషష్ఠ్యుపచార పూజ, గోపూజ, చండీహొమం గ్రహారాధన , అమ్మవారి దీక్షదారులకు, భక్తులకు అన్నప్రసాధ వితరణ చేసారు, ముత్తాదువలు అమ్మవారిని దర్శించుకుని చీరేసారే పెట్టి ఓడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గోన్నారు.



### రామగుండం కమిషనరేట్‌లో కాళేశ్వరం జోన్ స్థాయి

# తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్

**- అధికారులు, సిబ్బంది లో దాగి ఉన్న ప్రతిభ గుర్తించడానికే పోలీస్ డ్యూటీ మీట్**

**- పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్**

**సూర్య-గోదావరిఖని**



తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పోలీస్ డ్యూటీ మీట్ జరుగుతోంది. ఇందులో భాగంగా గురువారం ఇక్కడి రామగుండం కమిషనరేట్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పెద్దపల్లి, మంచిర్యాల జోన్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లా పరిధిలో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ హాజరై డ్యూటీ మీట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడు తూ కాళేశ్వరం జోన్ పరిధిలోని పోలీసు అధికా రులకు, సిబ్బంది కి సైంటిఫిక్ అయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్ లో ఫారెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా వ్రాత పరీక్ష, మెడికో లీగల్ టెస్ట్ ఓరల్ టెస్ట్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్ ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ ప్రాక్టికల్ అండ్ ఓరల్ టెస్ట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ ప్రాక్టికల్, పోలీస్ పోర్ట్రైట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్, అబ్జర్వేషన్ టెస్ట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్ లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా యాంటి సబాటేజ్ చెక్ ఈవెంట్ లో వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్, రూమ్ సెర్చ్, యాక్సిస్ కంట్రోల్, కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్‌లో కంప్యూటర్ అవేర్నెస్ ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. అలాగే డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్ ఈవెంట్ లో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్, నార్కోటిక్స్, సెర్చ్, పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్, పోలీస్ వీడియోగ్రఫీ కాంపిటీషన్ ఈవెంట్స్ నిర్వహించ డం జరుగుతుందని, ఇందులో ప్రతిభ కనబరిచిన వారు అక్టోబర్ 14 నుండి 18వ తేదీ వరకు జరగబోయే తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కు ఎంపిక కావడం జరుగుతుందని తెలిపారు. సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్, ఫింగర్ ప్రింట్ ఇన్వెస్టిగేషన్ కోసం సాంకేతిక పరిజ్ఞానం, కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందుకు, నైపుణ్యాలను ప్రదర్శించేందుకు, సంక్లిష్టమైన కేసులు పరిష్కరించడానికి, ఆలోచనలను మార్పిడి చేసుకునేందుకు, వృత్తిపరమైన పనితీరు, సామర్థ్యం మెరుగుదలకు పోలీస్ డ్యూటీ మీట్ దోహదపడుతుందని అన్నారు. పోలీసు అధికారులు, సిబ్బందిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఇట్టి ప్రత్యేక కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ ప్రతిభ చూపిన వారికి ఆయా రాష్ట్రాలు, జాతీయ స్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ లో పాల్గొంటారని, వివిధ ప్రాంతాలకు చెందిన పోలీసు అధికారుల మధ్య మరింత సహకారం, ప్రోత్సహం లభిస్తుందని పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్, కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి సి.రాజు, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, సిసిఎస్ ఏసిపి వెంకటస్వామి, ములుగు ఏసిపి అడ్లూరి రాములు , ఏఆర్ ఏసీపీలు ప్రతాప్, సుందర్, ఆర్ఐ లు దామోదర్, వామనమూర్తి, సంపత్ మల్లేశం, శ్రీనివాస్ లతోపాటు రామగుండం కమిషనరేట్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లా ల పోలీసు అధికారులు, సిబ్బంది, బీడి టీం, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేటీఆర్‌పై శిఖండి రాజకీయాలు చేస్తున్న మంత్రి కొండా సురేఖ

**- చొప్పదండి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు కట్టెకోల లక్ష్మణ్**

**సూర్య కొత్తపల్లి/ రామడుగు**

బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కేటీఆర్‌లపై కాంగ్రెస్ మంత్రి కొండా సురేఖ మతిభ్రమించి, ఇష్టం వచ్చినట్లు నిందారోపణలు చేయడం తన అవివేకతనానికి నిదర్శనమని చొప్పదండి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కట్టెకోల లక్ష్మణ్ కుమార్ ధ్వజమెత్తారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మహిళా మంత్రి అయి ఉండి సాటి మహిళలను కేటీఆర్ కు సాకుగా చూపెట్టి ఇలా బహిరంగంగా అర్థం లేని అసత్య విమర్శలు చేయడం మంత్రి సురేఖకు ఎంతవరకు సమంజసం అని ఆయన దుయ్యబట్టాడు. ఇలా అసత్య ఆరోపణలనతో శిఖండి రాజకీయాలు, అలాగే బహిరంగ విమర్శలు చేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులకే చెల్లుబాటు అవుతుందని, ఆమె చేసిన అసత్య ఆరోపణలు ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నామని ఆయన తెలిపారు. ఇప్పటికైనా కొండా సురేఖ మేల్కొని యావత్ తెలంగాణ జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అర్థం పర్థం లేని ఆరోపణ లతో కేటీఆర్ పై విమర్శలు చేసి ప్రజలలో పలుకుబడి పెంచుకోవాలనే తాపత్రయంతో మంత్రి సురేఖ ఇలా కేటీఆర్ పై అసత్య ఆరోపణలు చేస్తుందని, సురేఖ మాటలు తెలంగాణ మహిళా లోకం మొత్తం గమనిస్తున్నా రని తెలిపారు. ఒక మహిళా మంత్రి అయ్యుండి సాటి మహిళను అడ్డం పెట్టుకొని కేటీఆర్ పై ఇంత పెద్ద నిందారోపణలు చేయడం మంత్రి సురేఖ మహిళా లోకానికి మాయని మచ్చని పేర్కొన్నారు. సెలబ్రిటీల మీద ఆరోపణలు చేస్తే తాము కూడా సెలబ్రిటీల జాబితాలో చేరుతామనే ఆశతోనే ఇలాంటి చౌకబారు విమర్శలు మంత్రి సురేఖ చేస్తున్నారని ఆరోపించారు . నక్క వాతలు పెట్టుకున్నంత మాత్రాన నక్క పులి కాలేదని కేటీఆర్ కు మంత్రి సురేఖకు నక్కకు నాగలో కానికి ఉన్న తేడా ఉందని తెలిపారు. కేటీఆర్ ను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేకనే కొండ సురేఖ ఇలా శిఖండి రాజకీయం చేస్తున్నారని ఆమె చేసిన వ్యాఖ్యలపై మంత్రి సురేఖ బేషర తుగా యావత్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మేలుకొని ఇలాంటి చౌకబారు విమర్శలు చేసే మంత్రులను ప్రభుత్వం నుండి బర్తరఫ్ చేయాలని ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సూచన చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లేశం, చంద్రయ్య ,వెంకన్న ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి కొండ సురేఖ సమంతపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**సూర్య సిరిసిల్ల టౌన్**




రాష్ట్ర మహిళా మంత్రి కొండా సురేఖ సినీ నటి సమంత పై చేసిన వాక్యాలు సరికాదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీ నర్ మక్కపల్లి పూజ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఒక గౌరవప్రదమైన పదవిలో మహిళా మంత్రిగా ఉండి మరో మహిళ పైన అసభ్యకరమైన వాక్యలు చేయటం సరికాదని అన్నారు.తన రాజకీయ లబ్ధి కోసం వారి యొక్క వ్యక్తిగత విషయాలను లాగడం సరికా దని,మహిళ మంత్రి పదవిలో ఉండి అమ్మాయిల రక్షణ కోసం ఆలోచించ కుండా వారిని ఇష్టం వచ్చినట్టు మాటలు అనడం అనైతికమని మండిప డ్డారు. రాజకీయ లబ్ధి కోసం ఏ మాటలు పడితే ఆ మాటలు అంటారా అని ఆవేదన వ్యక్తం చేశారు.సమంత రాజ్యాంగ బద్దంగా తన భర్త నుండి విడాకులు తీసుకున్నారనిరాష్ట్రంలో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, ఆడపిల్లలపై అగైత్యాలు అత్యాచారాలు జరుగుతుంటే వాటిపై మాట్లాడకుండా రాజకీయ లబ్ధి పొందాలని చూడొద్దని అన్నారు.ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వాసవి,మనిషా,ప్రగతి,అశ్విని పాల్గొన్నారు.

## దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

**- తొలి రోజు పూజలందుకున్న బాల త్రిపుర సుందరి దేవి**

**సూర్య సిరిసిల్ల టౌన్**



నవరాత్రులు నిత్య పూజలు అందుకోవ డానికి ఆ దేవి పలు మండపాల్లో కొలువుదీరింది.నేటి నుండి ఈనెల 12వ తేదీ వరకు దుర్గామాతను వివిధ రూపాలలో కొలిచేందుకు రంగం సిద్ధం చేశారు మొదటిరోజు దుర్గామాత బాల త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.సిరిసిల్ల పట్టణం లోని మార్కండేయ యూత్ అసోసియేషన్, శాంతినగర్,సుభాష్ నగర్ జగదాంబ సేవాసమితి, నెహ్రూ నగర్ అంబా భవాని,బి వై నగర్, సుందర య్య నగర్, గాంధీనగర్,వెంకంపేట,పద్మనగర్ వార్డులలో దుర్గామాతను ప్రతిష్టించారు.దుర్గామాత మండపాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుత్ దీపాల అలంకరణలతో,కలకత్తా డెకరేషన్ల మధ్య మంటపాలను తీర్చిదిద్దారు.దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నేటి నుండి నుండి తొమ్మిది రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

### ప్రజలకు ఇబ్బందులు లేకుండా మాస్టర్ ప్లాన్‌లో మార్పులు

**- కరీంనగర్ పట్టబద్దల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య, రాయికల్**



రాయికల్ మున్సిపాలిటీగా ఏర్పడ్డ తరుణంలో రూపొందించిన మాస్టర్ ప్లాన్‌తో నిర్మాణాల్లో ఇబ్బందులు తలెత్తుతున్నావని,ప్రజల సౌకర్యార్థం మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేపట్టను న్నట్లు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి అన్నారు.ఇంటి నిర్మాణంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయనీ ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లగా రాయికల్ మున్సిపల్ కార్యాలయాన్ని గురువా రం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తనిఖీ చేసారు.నివాస యోగ్యానికి ఉన్న ప్లాట్‌లలో బఫర్ జోన్ పేరుతో మాస్టర్ ప్లాన్లు ఎలా కేటాయించారని కమిషనర్ జగదీ శ్వర్,టౌన్ ప్లానింగ్ అధికారి ప్రవీణ్ ను ప్రశ్నించారు.మాస్టర్ ప్లాన్ మార్పు కు మున్సిపల్ కౌన్సిల్లో తీర్మానం చేపట్టామని,గతంలోని ప్రభుత్వానికి నివేదిక అందించామన్నారు.మాస్టర్ ప్లాన్ ను పరిశీలించి ఇంటి నిర్మాణా లకు గత గ్రామపంచాయతీ లోనే కొనుగోలు చేసిన ఇండ్ల స్థలాలలో మున్సిపాలిటీ ప్రకటనతో రాయికల్ పట్టణ పరిధిలో మాస్టర్ ప్లాన్ పేరుతో ఇండస్ట్రియల్,గ్రీన్ బెల్ట్,ట్రాన్స్ పోర్ట్ కమ్యూనికేషన్,వాటర్ బాడీస్ జోన్‌లు ఏర్పాటుతో ప్రజలకు ఇంటి అనుమతులు పొందలేక ఇబ్బందులు పడుతు న్నారని, ఇంటి అనుమతుల్లో ఇబ్బందులు లేకుండా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించాలన్నారు.గతంలో మాస్టర్ ప్లాన్ మార్పుకు ప్రతిపాదించిన తీర్మానము పత్రాలను అందిస్తే ప్రభుత్వానికి నివేదిస్తా అన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,కౌన్సిలర్ మ్యాకల అనురాధ రమేష్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,ఎద్దండి దివాకర్, బాపురపు నర్సయ్య,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,కడకుంట్ల నరేష్, ఇంతియాజ్,మండ రమేష్,రాజీవ్,శివ తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

**సూర్య బోయినపల్లి**

చందుర్తి రైతు వేదిక లో వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో వున్న చందుర్తి, కోనరావుపేట, వేములవాడ టౌన్, వేములవాడ రూరల్, వేములవాడ అర్బన్ బోయిన్‌పల్లి, రుద్రంగి మండలలకు చెందిన సిరిసిల్ల విద్యుత్ సహకార సంస్థ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను.09-10-2024 బుధవారం రోజున సమయం ఉదయం 10.30 గ.నుండి మధ్యాహ్నం 01.00 గ" వరకు స్థానిక యేర్పాటు చేస్తున్నట్లు సెస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి గురువారం తెలిపారు. ఇట్టి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కు పైన తెలిపిన మండలంలోని విద్యుత్ వినియోగదారులు హాజరు అయ్యి వారి వారి సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని పత్రికా ప్రకటన ద్వారా కోరారు.

## విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు

**-సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం**

**సూర్య రుద్రంగి**



గ్రామాల్లో విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు కలుగకుండా సెస్ పాలక వర్గం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం అన్నారు. గురువారం రుద్రంగి మండల కేంద్రంలో సెస్ అధికారులతో కలిసి మొబైల్ ద్వారా విద్యుత్ బిల్లింగ్ కొట్టడాన్ని సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో విద్యుత్ వినియోగదారులకు స్పాట్ బిల్లింగ్ మిషన్ ద్వారా బిల్లింగ్ చేయడం జరిగిందని, దీంతో బిల్లింగ్ ఆలస్యం కావడంతో పాటు విద్యుత్ చౌర్యం జరిగే అవకాశం ఉందన్నారు. మొబైల్ ఫోన్ను ఉపయోగించి ప్రత్యేక యాప్ ద్వారా మీటర్ రీడింగ్ను స్కాన్ చెయగానే ఎలాంటి అవకతవకలు లేకుండా వినియోగదారులకు కరెంట్ బిల్ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ ఏఏఓ జగదీష్, ఏఈ కుమారస్వామి, సెస్ సిబ్బందిలతో పాటు ఉన్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



యైటింక్లైన్ కాలనీలో గురువారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు సింగరేణి ఆధ్వర్యంలో తెలంగాణ ఏటీఎం చౌరస్తా నుండి ఆటో ట్రాలీ అడ్డ వరకు సిసి రోడ్డు శంకుస్థాపన జరిగింది.ఈ కార్యక్రమంలో మారెల్లి రాజిరెడ్డి,గుండేటి రాజేష్, మార్క రాజు, తిరుపతి రెడ్డి, సారయ్య నాయక్ మెతుకు అవినాష్ రాకెశ్ అప్సర్ దేవయ్య నారాయణ రెడ్డి తిరుపతి ఫరాజ్ పాల్గొన్నారు.

# 53 వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలను విజయవంతం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో నిర్వహించే 53 వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలను విజయవంతం చేయాలనీ జనరల్ మేనేజర్ (రక్షణ) కార్పొరేట్ చింతల శ్రీనివాస్ అన్నారు. 8 వ కాలనీ లోని ఆర్జీ–2 డివిజన్ రెస్క్యూ స్టేషన్ నందు 53 వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీల ఏర్పాట్ల పైన జనరల్ మేనేజర్ (రక్షణ) కార్పొరేట్ చింతల శ్రీనివాస్, ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి. సూర్యనారాయణ, ఆర్జీ రీజియన్ రక్షణ జీఎం కెహెచ్ఎన్ గుప్తా మరియు రెస్క్యూ జీఎం కె.శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 16వ,17 వ తేదిలలో నిర్వహించనున్న మైన్స్ రెస్క్యూ పోటీల ఏర్పాట్లు మరియు వర్క్ అలాట్మెంట్ పై అధికారులతో చర్చించారు. ఈ పోటిలకు ముఖ్య



అతిథులుగా సంస్థ చైర్మన్ &మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం, డైరెక్టర్లు, డిడిఎంఎస్ అధికారులు మరియు, కార్పొరేట్ స్థాయి జనరల్ మేనేజర్లు మరియు అన్ని యూనియన్ల ప్రతినిధులు హాజరు కానున్నారని, వారికి ఎలాంటి లోటుపాటులు లేకుండా ఏర్పాట్లు చేయాలని వారు తెలిపారు. జీడికే–7ఎల్ఇపి భూగర్భ గనిలో మరియు మైన్స్ రెస్క్యూ స్టేషన్ నందు జరుగు పోటీల ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ఈ పోటీలను తిలకించుటకు వచ్చే ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వకీల్ పల్లి ప్రాజెక్టు అధికారి ఏ.నెహ్రూ, అఫిషియేటింగ్ ఎస్ఓటు జీఎం సంతోష్ కుమార్, డిజిఎం పర్సనల్ &అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావ్, నిమ్ డిజిఎం ఎస్డిఎం హుస్సైనీ, డీజీఎం (ఎస్ఎంటిసి) విజయ కుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, మెడికల్ సూపరింటెండెంట్ డా..మహిపాల్, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయి, మేనేజర్ ఐటీ నారాయణ, ఇఇ సివిల్ వినయ్ సాగర్, ప్రతాపగిరి రాజు, ఫారెస్ట్ అధికారి నవీన్ కుమార్, జెఇ సివిల్ రాధాకృష్ణ రెస్క్యూ ఇన్స్టక్టర్ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విలీన గ్రామాలను గ్రామపంచాయతీలుగా మార్చండి

**సూర్య సిరిసిల్ల టౌన్**




సిరిసిల్ల మున్సిపాలిటీలో విలీనం చేసిన ఏడు గ్రామాలను తిరిగి గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని గురువారం చిన్న బోనాల గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో విలీనం అయితే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని గత ప్రభుత్వం సిరిసిల్ల శివారులోని పెద్దూరు,సర్దాపూర్,చిన్న బోనాల,పెద్ద బోనాల,ముష్టిపల్లి,రాజీవ్ నగర్,చంద్రంపేట, రాగుడు గ్రామాలను సిరిసిల్ల మున్సిపాలిటీలో విలీనం చేసినప్పటినుండి గ్రామాలు అభివృద్ధి చెందక ఇక్కడి ప్రజలకు ఉపాధి హామీ వర్తించకపోవడంతో నానా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని విలీన గ్రామాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని చిన్న బోనాల గ్రామస్తులు గ్రామపంచాయతీ ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.అనంతరం గ్రామంలో నిరసన ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా చిన్న బోనాల పదో వార్డు కౌన్సిలర్ బొలగం నాగరాజు మాట్లాడుతూ 2018లో 7 గ్రామాలను మున్సిపాలిటీలో బలవంతంగా ఇష్టానుసారంగా విలీనం చేశారని అన్నారు. దీనివల్ల గ్రామంలో ఉన్న ప్రజలందరికీ అనేక విధాలుగా అన్యాయం జరిగిందని ఉపాధి హామీ పథకం అమలు కాకుండా పోయిందన్నారు.ఒక్క చిన్న బోనాలలో 460 పైగా ఉపాధి హామీ కార్డులు ఉన్నాయని మీరంతా ఉపాధి కోల్పోయి కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు.మున్సిపాలిటీలో విలీనం వల్ల నల్ల బిల్లు,ఇంటి పన్నులు,ఇంటి పర్మిషన్ల రేట్లు విపరీతంగా పెరగడంతో సామాన్యులు ఇంటిని నిర్మించుకునే పరిస్థితుల్లో లేరన్నారు.

## పవర్లూమ్ కార్మికుల యారన్ సబ్సిడీని అందించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల,టెక్స్టైల్ పార్క్ లో పనిచేస్తున్న పవర్ లూమ్ కార్మికులకు రావాల్సిన 2023 సంవత్సర బతుకమ్మ చీరల 10% యారన్ సబ్సిడీ డబ్బులు మంజూరు చేయాలని పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ చేనేత జౌలి శాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.సిరిసిల్ల పవర్లూమ్ కార్మికులకు సంబంధించిన 2023 సంవత్సరం బతుకమ్మ చీరల పది శాతం యారన్ సబ్సిడీ డబ్బులతో పాటు 2002 సంవత్సరంలో తగ్గించి ఇచ్చిన యారన్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో పవర్లు వర్కర్స్ గురువారం చేనేత జౌళి శాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మూషం రమేష్ మాట్లాడుతూ పది నెలలుగా ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్డర్ లేక కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని రానున్న బతుకమ్మ దసరా పండగ సందర్భంగా కార్మికులు పండగ చేసుకోవడానికి 2023 సంవత్సరానికి సంబంధించిన బతుకమ్మ చీరల 10% యారన్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని, 2022 సంవత్సరంలో తగ్గించి ఇచ్చిన సబ్సిడీ డబ్బులను కూడా వెంటనే విడుదల చేయాలని వారి డిమాండ్ చేశారు.లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు నాయకులు కోడం రమణ,నక్క దేవదాస్,అన్నల్దాస్ గణేష్, ఎగుమంటి ఎల్లారెడ్డి, ఎలిగేటి రాజశేఖర్,కూచన శంకర్ పాల్గొన్నారు.

## రాజన్న జిల్లా ఆవిర్భావ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఉద్యమాల ద్వారా సాధించుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లా ఆవిర్భావ వేడుకలు గురువారం సిరిసిల్లలో ఘనంగా నిర్వహించారు. రాదనుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లాను పోరాటాల ద్వారా సాధించుకొని ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిరిసిల్ల గాంధీ చౌక్ వద్ద ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసుకొని జిల్లా ఉద్యమ తీరును గుర్తు చేసుకున్నారు.జిల్లా శాసన ఉద్యమంలో ఉద్యమకారులపై పెట్టిన వందలాది కేసులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.జిల్లా ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు అవుతున్న మేమంతా కోర్టుల చుట్టూ తిరుగుతున్నామని అన్నారు.ప్రభుత్వం పునరాలోచించి ఉద్యమకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల త్వరలో మరో ఉద్యమానికి తెర లేపుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో చొక్కాల రాము, బుస్సా వేణు,కంసాల మల్లేశం,గాజుల బాలయ్య, రిక్కుమల్ల మనోజ్,బొల్లి రామ్మోహన్,ఎండి సత్తార్, సంగీతం శ్రీనివాస్,ఆకునూరి బాలరాజు,కాముని వనిత,మహేష్ గౌడ్,బైర్నేని రాము,జలగం ప్రవీణ్, దశరథం పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలో రాజన్న జోన్–III(కరీంనగర్, మెదక్, సిరిసిల్ల, సిద్దిపేట, కామారెడ్డి) స్థాయిలో పోలీస్ అధికారులకు, సిబ్బందికి గురువారంనాడు వివిధ విభాగాల్లో కమీషనరేట్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు నిర్వహించామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ ఎంపిక కొరకు కమీషనరేట్లు, జిల్లాల వారీగా ఈ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ పోటీల్లో ముఖ్యంగా ఫోరెన్సిక్ సైన్స్ , క్రైమ్ ఇన్వెస్టిగేషన్, చట్టాలు , మెడికో లీగల్ టెస్ట్ , ఫింగర్ ప్రింట్ సైన్స్ , క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, క్రైమ్ సీన్ పరిశీలన , ఆంటీ సాబొటేజ్ చెకింగ్ లో భాగంగా వాహనాల చెకింగ్ , గ్రౌండ్ తనిఖీ , రూమ్ తనిఖీ , యాక్సిస్ కంట్రోల్ లో నైపుణ్యత, కంప్యూటర్ పై అవగాహన, డాగ్ స్క్వాడ్ లో ట్రాకింగ్ , ఎక్సప్లోజివ్, నార్కోటిక్ విభాగాల్లో పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈ పోటీల్లో జోనల్ స్థాయి తర్వాత రాష్ట్ర స్థాయిలో మరల పోటీలు నిర్వహించి ఎంపికలు వుంటాయని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఎంపిక అయినవారికి శిక్షణ అనంతరం ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ లో పాల్గొనే అవకాశం పొందుతారని తెలిపారు. ఈ డ్యూటీ మీట్ పోటీల్లో కమిషనరేట్ లోని అన్ని విభాగాలు, డివిజన్ల నుండి అధికారులు సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

## కొలువు దీరిన దుర్గామాత

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం భక్తులు దుర్గ మాత ను ప్రతిష్టించారు. భక్తులు అలంకరణతో ఏర్పాటు చేసిన మండపాల్లో దుర్గాదేవిని ప్రతిష్టించి మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. దుర్గామాత తొమ్మిది రోజులు ఒక్కొక్క అవతారంపై దర్శనమిస్తుందని భక్తులు నమ్మకముతో కొలుస్తారు. అందులో మొదటి రోజు (శైలపుత్రి )స్వర్ణ కవచల కృత దేవి గా, రెండవ రోజు (బ్రహ్మచారిని) బాల త్రిపుర సుందరి దేవిగా, మూడవరోజు (చంద్ర గంట) గాయత్రీ దేవిగా, నాలుగవ రోజు (కుష్మాండ) అన్నపూర్ణ దేవిగా, ఐదవ రోజు (స్కందమాత) సరస్వతి దేవిగా, ఆరవ రోజు (కాత్యాయని) లలితా త్రిపుర సుందరీ దేవిగా, ఏడవ రోజు (కాలరాత్రి )మహాలక్ష్మి అమ్మవారిగా, ఎనిమిదోవ రోజు (మహా గౌరీ) దుర్గాదేవి మాతగా, తొమ్మిదవ రోజు (సిద్ధి ధాత్రి) మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చి తరింప చేస్తుంది. తొమ్మిది రోజులు 9 అవతారాలతో భక్తులకు దర్శనమిస్తుందని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

## మంథని మున్సిపల్ పరిధిలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే

**సూర్య మంథని**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒకే కుటుంబం ఒకే కార్డు లో భాగం గా మంథని మున్సిపల్ పరిధి లోని 13వ వార్డు ను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి సర్వే చేపట్టారు.. మంథని మున్సిపల్ ఇంచార్జ్ కమీషనర్ మనోహర్‌తో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్ రెడ్డి మంథని లోని పలు నివాసాలకు వెళ్ళి వివరాలను నమోదుచేశారు.సామాన్య ప్రజలకు సాధ్యమైనంత మేలు చేయాలన్న సంకల్పంతోనే ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రవేశపెట్టిందని వారు వెల్లడించారు. అత్యంత ప్రాధాన్యం ఉన్న ఈ కార్డుల జారీ లో పొరపాట్లకు తావులేకుండా, కుటుంబ సభ్యుల వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ శ్రీపతి బాణయ్య, వి.కె రవి,గుండా విజయలక్ష్మి పాపారావు, నక్క నాగేంద్ర శంకర్ మరియు మున్సిపల్ వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలి

**- ఎస్సై అశోక్ రెడ్డి**

**సూర్య ఓదెల**



పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల లో దుర్గామాత ప్రతిష్ట నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేవారు సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి అనుమతి తీసుకోవాలని ఎస్సై జి అశోక్ రెడ్డి తెలిపారు. దుర్గామాత ఉత్సవ కమిటీ మెంబర్స్ తమ పేర్లు, అడ్రస్, సెల్ ఫోన్ నెంబర్స్ పోలీస్ స్టేషన్లో ఇవ్వాలని, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారి పర్మిషన్ తీసుకుని కరెంటును వాడుకోవాలని దుర్గామాత మండపాల వద్ద సత్ప్రవర్తన కలిగిన వాలంటీర్లు నియమించాలని ఆయన తెలిపారు. విగ్రహాలు ఏర్పాటు చేసిన వారు మండపాల అవాంఛనీయ సంఘటనలు అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, భక్తికి సంబంధించిన పాటలు మాత్రమే వేయాలని ప్రతిష్ట నుంచి నిమజ్జనం వరకు సంబంధిత ఆర్గనైజర్స్ పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని నిమజ్జన ల తేదీ లోపు నిమజ్జనాలు పూర్తి చేయాలని ఆయన అన్నారు. మండపాల వద్ద షీ టీమ్స్ మఫ్టీలో ఉంటారని, నైట్ పెట్రోలింగ్ అధికారులు సందర్శిస్తుంటారని నిఘా భద్రత ఏర్పాటు పోలీస్ వారి బాధ్యత అని పోలీసు వారి సలహాలు, సూచనలు పాటిస్తూ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన అన్నారు.

# కొలువుదీరిన దుర్గామాతలు

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని తుంగూరు , బీర్పూర్, కొల్వాయి, నరసింహులపల్లి పలు గ్రామాలలో శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని గురువారం దుర్గామాతలు కొలువుదీరాయి. తుంగూరు గ్రామం లొ శ్రీ దుర్గా లాయర్ సేవాసమితి , శ్రీ కృష్ణ ఫౌండేషన్ ల అద్వర్యం లొ శ్రీ వేణుగో పాలస్వామి దేవాలయం లో మండలం లొని వివిద గ్రామాలలోని ఆలయాలు, మండపాలలో దుర్గామాతలను ఆటపాటలతో వివిధ భరత నాట్యాలతో , ఆనందోత్సాహాలతో డప్పు చప్పులతో పులి వేషాల మధ్య కోలాహంతో సందడి చేస్తూ ఆనందంగా ప్రతిష్టించారు మొదటి



రోజు దుర్గాదేవి శైల పుత్రిగా భక్తులకు దర్శన మిచ్చారు పుజారులు వోద్దిపర్తిమధు కుమార్ ఆచార్యులు, సంతోష్ కుమార్ ఆచార్యులు, లవ కుమార్ ఆచార్యులు చే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు భవానీ దీక్షలను స్వీకరించారు. పూజారులు శరన్నవరాత్రుల విశిష్టత గురించి తెలియజేస్తూ, నవ అంటే తొమ్మిది అని, కొత్త అని సమానార్థాలు వస్తాయని, కానీ పురాణాల్లో నవ అంటే పరమేశ్వరుడని నిర్ణయ సింధువు తెలుపుతోందన్నారు. అలాగే రాత్రి అంటే పరమేశ్వరి అని అర్థం కనుక నవరాత్రులు అంటే పార్వతీ పరమేశ్వరులని అర్థమన్నారు. జగన్మాత రాత్రి రూపిణి, రాత్రి దేవియే మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి రూపనామాలతో దుర్గామాత పూజింపబడుతుందన్నారు. ఈ తొమ్మిది రోజుల పాటు ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించి ఆమె కృపకు పాత్రులు కావాలని, ఆయురారోగ్యాలతో అలరారాలని ఆకాంక్షించారు.

## సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోఆదర్శ నగర్‌లో గల శ్రీఅష్ట లక్ష్మి సహిత శ్రీలక్ష్మి నారాయణ స్వామి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్స వాలో భాగంగా గురువారం సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు ఇందులో భాగంగా ముందుగా శ్రీ హోమం కార్యసిద్ధికై పంచామృతాలతో స్వామివారికి అభిషేకం సముద్రాల శ్రీరామాచార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామివారి రథోత్సవం సందర్భంగా మహిళలు స్వామివారికి మంగళహారులతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అధ్యక్షులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ శరన్నవరాత్రోత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్నిఏర్పాట్లు చేపట్టడం జరిగిందని ఇందులో భాగంగా ముందుగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, శ్రీ సూక్త లక్ష్మి హోమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఇందుర్తి మధుసూదనా చారి, శ్రీపెరంబుదురి శ్రీనివాస్, సముద్రాల శ్రీరామాచార్యులు, అభిరామాచార్యులు, శ్రీకాంతా చార్యులు, ఎలిశెట్టి భూమారెడ్డి ,చౌటుకురి అంజయ్య ,ముత్యాల గంగాధర్ ,వెంకటేశ్వర్ రావు, ఇల్లేందుల వెంకట్రాములు, కోటగిరి మహేశ్ ,నవీన్ నల్ల గంగాధర్, నర్సయ్య, శ్రీనివాస్, కిరణ్ ,రమేష్ భక్తులు మహిళలు తది తరులు పాల్గొన్నారు.

## నేడు కొడిమ్యాల లొ ఇందిర మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభించనున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సెర్ప్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేయనున్న ఇందిర మహిళ శక్తి క్యాంటీన్ ను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించనున్నారని ఈ కార్యక్రమం లో మహిళ సంఘం సభ్యులు,ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొనాలని ఎపిఎం నాగిడి రాజేష్ పత్రిక ప్రకటనలో తెలిపారు.

## దుర్గాభవానీ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**- కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సకల జగత్తుకు మూలం దురాదేవి అని, ఆ అమ్మవారి ఆశీస్సు లు ప్రజలందరిపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్ల మెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ ఆకాంక్షించారు.గురువారం కరీంనగర్ 11వ డివిజన్ కట్ట రాంపూర్లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గాదేవీ విగ్రహం వద్ద వెలిచాల రాజేందర్ రావు స్థానిక కార్పొరేటర్ ఆకుల నర్మద నరసన్నతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ దేవీ నవరాత్రోత్స వాలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మ వారిని వేడుకున్నట్లు తెలిపారు. అలాగే బతుకమ్మ సంబురాలను మహిళలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత విగ్రహ కమిటీ నిర్వాహకులు, ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షుడు పిట్టల లింగయ్య, కాంగ్రెస్ నేత తుమ్మనపల్లి శ్రీనివాసరావు, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు కొలకాని నరసయ్య, పిట్టల నరేందర్, కాంగ్రెస్ నాయకులు, భక్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ర్యాంకు సాధించిన వేముల అజయ్ కి సన్మానం

**సూర్య కొత్తపల్లి**





కొత్తపల్లి పట్టణంలోని 9వ వార్డ్ లోగల చేనేత కార్మికుడు అయన. కీ.శే వేముల మురళి కుమారుడు అయిన వేముల అజయ్ కు రాష్ట్ర ప్రభుత్వము నిర్వహించిన గ్రూప్స్ ఎగ్జామ్ లో ర్యాంక్ సాధించి రాష్ట్ర ఇరిగేషన్ డిపార్ట్మెంటు AEE గా ప్రభుత్వ ఉద్యోగం సాదించిన సందర్భముగా కొత్తపల్లి పద్మశాలి సంఘం తరుపున శాల్వతో సత్కరించి వేముల అజయ్ మరియు తల్లి అయిన వేముల శకుంతలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 9 వ వార్డ్ కౌన్సిలర్ స్వర్గం వజ్రాదేవి నర్సయ్య పట్టేమ్ సత్యనారాయణ లత. కళ్యాణపు అశోక్ పాల్గొన్నారు.

## దసరా లోగా సమస్యలు పరిష్కారం కాకపోతే డిగ్రీ కాలేజీలు నిరవధిక బంద్

**- సుప్మా డిమాండ్**

**సూర్య, హుజురాబాద్**

ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న డిగ్రీ కళాశాల సమస్యలు దసరా లోగా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకపోతే పండగ తర్వాత డిగ్రీ కళాశాలలు నిరవధికంగా బంద్ చేస్తామని శాతవాహన యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల సంఘం (సుప్మా) నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సుప్మా అధ్యక్షులు వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి శ్రీపాద నరేష్ లు మాట్లాడుతూ... గత 2 సంవత్సరాల నుండి ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు విడుదల కాకపోవడం వల్ల కాలేజీల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చినప్పటికి విద్యారంగంలో పరిస్థితులు ఎలాంటి మార్పులు రాలేదని అన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో కూడా ఉన్నత విద్య పూర్తిగా నిర్లక్ష్యంకు గురి కావడం, ఫీజు బకాయిల గురించి ఎన్ని సార్లు మంత్రులు, అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదన్నారు. ముఖ్యమంత్రిని ఎన్ని సార్లు కలుద్దాం అని ప్రయత్నించినా కనీసం సమయం ఇవ్వక పోవడం, మంత్రులు, అధికారులు, ముఖ్యమంత్రి విద్యాసంస్థల సమస్యను కనీసం వినే ప్రయత్నం కూడా చేయకపోవడం కళాశాలల సమస్యల పరిష్కారం పట్ల ఆసక్తి లేదని, పూర్తి నష్టాలతో ఉన్న డిగ్రీ కళాశాలలను నడిపే సామర్థ్యం లేకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో దసరా లోపు ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకపోతే డిగ్రీ కళాశాలలను నిరవధికంగా బంద్ చేయాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు. ఇప్పటి వరకు తమ సమస్యలు వినడానికి కూడా ముఖ్యమంత్రి కానీ మంత్రులకు గాని సమయం లేకపోవడం బాధాకరమని, స్పష్టమైన హామీ ప్రభుత్వం నుండి రాకపోతే కఠిన నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు.

## ప్రమాదకరంగా ఉన్న వంతెనను పరిశీలించిన ఎమ్మెల్యే

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా ఉన్న వంతెనను స్థానిక నాయకులతో కలసి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గురువారం పరిశీలించారు. వంతెన పరిస్థితిని స్థానిక నాయకులు తన దృష్టికి గతంలో తీసుకువచ్చారని వంతెన మరమ్మతుల కోసం జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడానని ,ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ మరమ్మత్తు పనులు ప్రారంభం అయ్యేలా చూస్తానని అన్నారు. వెంట కే డి సి సి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు,నాయకులు నరపాక రమేష్,మాజీ ఉప సర్పంచ్ హరీష్, నాయకులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**- దం మారో దమ్ యూత్ మిత్రుల ఔదార్యం**

**సూర్య ధర్మపురి**



తీవ్రంగా గాయపడ్డ బాలుని చికిత్సకై ధం మారో ధం యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. గత నెల జగిత్యాల జిల్లా పొలాస స్టేజి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ధర్మపురి పట్టణానికి చెందిన బాలుడు నారవేణి మల్లికార్జున్ చికిత్స కోసం కరింనగర్ లోని ఒక ప్రవేట్ ఆసుపత్రిలో చేరగా విషయం తెలుసుకున్న ధర్మపురి డీఎండీ యూత్ సభ్యులు లక్ష్మణ్, గుడ్ల రవి చేతుల మీదుగా రూ. 36000 కరీంనగర్ లోని ఆసుపత్రలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. గతంలో ఇలాంటి కార్యక్రమాలు చేసిన యూత్ సభ్యులను పలువురు అభినందించారు.

## కొండా సురేఖ వ్యాఖ్యలు ఆడ జన్మకే కలంకం

**- మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంతసురేష్**

**సూర్య జగిత్యాల**



మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు ఆడ జన్మకే కలంఖం అని జగిత్యాల మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ విమర్శించారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా కార్యాలయంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉద్దేశించి మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పాలన వైఫల్యాలను డైవర్ట్ చేసేందుకే మహిళా మంత్రులను శిఖండి లాగా పెట్టుకుని సి ఎం రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర మంత్రి హోదాలో ఉన్న కొండా సురేఖ సంస్కారహీనంగా,సినిమా పరిశ్రమను కించపరిచేలా కేటీఆర్ ను ఉద్దేశించి మంత్రి బజారు భాషపై వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హైడ్రా పేరుతో సిఎం రేవంత్ రెడ్డి పేదల ఇండ్లను కూలుస్తున్నారని,ప్రజలంతా బిఆర్ఎస్ వద్దకు వచ్చి తమ గోడు వెల్లబోసుకుంటున్నారని,ఈ క్రమంలో బిఆర్ఎస్ కు వస్తున్న ఆదరణ ఓర్వలేక కేటీఆర్ పై సురేఖ ఇష్టం వచ్చినట్టు మాట్లాడారని విమర్శిం చారు రాజకీయంగా ఎదురుకోలేకనే ఇటువంటి నీచ సంస్కృతికి దిగజారుతున్నారని అరాచకాలు,అవినీతి అక్రమాలకు పెట్టింది పేరుగా కాంగ్రెస్ పార్టీ పేరు గాంచిందన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ ఒక కాంగ్రెస్ మహిళ కమిషన్ గానే కాకుండా మహిళల పక్షాన ఉండి వెంటనే కొండా సురేఖ మాట్లాడిన మాటల పై యాక్షన్ తీసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, రాయికల్ ఏ ఎం సి మాజీ చైర్మన్లు శీలం ప్రియాంక ప్రవీణ్, ఉదయ శ్రీ, రాయికల్ మండల మహిళా అధ్యక్షురాలు స్పందన,మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు

## వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్స వాలు సందర్భంగా మండలం లోని రాఘవపూర్ లోని రెడ్డి వృద్ధాశ్రమంలో వయోవృద్ధులకు జిల్లా మహిళా సాధికారిక కేంద్రం మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిపిహెచ్వో డాక్టర్ అన్న ప్రసన్నకుమారి మాటాడుతూ వయో వృద్ధులకు పౌష్టిక ఆహారము అలవాట్లుప్ వ్యక్తిగత పరిశుభ్రత గురించి సూచించారు. వృద్ధాప్యం అనేది శాపం కాదని ఇది మన జీవితంలో ఒక భాగం అని దీనిని అందరూ ఆనందంగా ఆనందంగా గడపాలని వారిలో ఉన్న ఒంటరితనాన్ని తొలగించేలా వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాలని అన్నారు. వారి యొక్క ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకు న్నారు అందరికీ పరీక్షలు చేపట్టి మందుల పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అన్న ప్రసన్నకుమారి ఏడిపిహెచ్వో, డాక్టర్ రాజమౌళి పిఓ ఇన్ సిడి, డాక్టర్ మమత, ఎంవో రాఘవపూర్ ,మధుసూదన్ డిపిసి -2 ఎన్సిడి, జనరల్ స్పెషలిస్ట్ చంద్రు స్వప్న సూపర్వైజర్లు విమల తిరుప తమ్మ, ఏ ఎన్ ఎం ఆదిలక్ష్మి ఆశా వర్కర్లు వృద్ధులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రభావిత గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ

**-రూ.4 కోట్లతో అభివృద్ధి పనులు -అభివృద్ధికి సహకరిస్తున్న సింగరేణి జీఎం లలిత్ కుమార్ కు అభినందనలు**

**-రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.**

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి కాలరీస్ రామగుండం ఏరియా-1 పరిధిలోని ప్రభావిత, పరిసర గ్రామాల్లో చేపట్టబోయే అభివృద్ధి పనులకు గురువారం స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి శిలాఫలకాలను ఆవిష్కరించారు. మేడిపల్లి గ్రామంలో కమ్యూనిటి హాల్, సీసీ రోడ్డు, మల్కాపూర్ లో సీసీ రోడ్డు, రామగుండంలోని పాములపేట గ్రామంలో సీసీ రోడ్డు, లింగాపూర్ విలేజ్ నందు సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ప్రభావిత ప్రాంతాల, పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం రామగుండం ఏరియా -1లో సుమారు రూ.4 కోట్ల తో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. సింగరేణి సంస్థ ద్వారా సమీప గ్రామాలలో రోడ్లు, వీధి దీపాలు, బోర్ లు, ఆర్.ఓ ప్లాంట్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. త్వరలో సింగరేణి



ద్వారా 500 మెగావాట్ల సామర్థ్యం గల హైడ్రో పవర్ ప్లాంట్, సోలార్ ప్లాంట్ ను మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీంతో మేడిపల్లి గ్రామానికి పూర్వ వైభవం వస్తుందని అన్నారు. సింగరేణి ద్వారా రోడ్ల విస్తరణ, కమర్షియల్ కాంప్లెక్స్ కుడా ఏర్పాటు చేయబోతున్నామని, ఇట్టి అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తున్న ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అభినందించారు. ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ మాట్లాడుతూ గోదావరిఖని పట్టణం, సమీప గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రత్యేక నిధులతో ఖర్చుకు ఖర్చుకు వెనకాడకుండా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గోదావరిఖని పట్టణంలోని తిలక్ నగర్ డౌన్ లో సింగరేణి సంస్థ ద్వారా "స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్" ఏర్పాటు చేయటం జరిగిందని, ఇందులో ఎంతో మందికి నిరుద్యోగులు వృత్తి నైపుణ్య శిక్షణలు ఇవ్వడం ద్వారా స్వయం ఉపాధి పొందడం జరుగుతుందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమాల్లో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, ఎస్ఓటు జీఎం రాంమోహన్, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, కార్పొరేటర్ లు కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణ వేణి, ముదాం శ్రీనివాస్, ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్ రావు, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ఇతర అధికారులు వరప్రసాద్, ప్రభాకర్, కర్ణ, హనుమంత రావు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే

**-5 రోజుల్లో కుటుంబాల వివరాల సేకరణ పూర్తి చేయాలి**

**-పి.హెచ్.సి లలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలి**

**-ముత్తారం మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య, సెంటినరీ కాలనీ**

గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలం లో విస్తృతంగా పర్యటించారు. ఫ్యామిలీ డిజిటల్ సర్వే పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామాన్ని కలెక్టర్ సందర్శించి జరుగుతున్న సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ చేసేందుకు చేపట్టిన సర్వేలో గ్రామంలోని ప్రతి కుటుంబం వివరాలు పకడ్బందీగా సేకరించాలని, 5 రోజుల వ్యవధిలో కుటుంబ వివరాల సేకరణ పూర్తి చేయాలని, అక్టోబర్ 9న సేకరించిన వివరాల స్క్రూటినీ చేసి , అక్టోబర్ 10న ఫ్యామిలీ డిజిటల్ కార్డుకు



సంబంధించి సమాచారంతో కూడిన నివేదిక సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ముత్తారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు, పెండింగ్ భూ సమస్యల వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. ముత్తారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. అనంతరం రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఔట్ పేషెంట్ విభాగం ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, మందుల పంపిణీ విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్.సి.డి సర్వే అమలు అవుతున్న తీరు , ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అవసరమైన మేర మందుల స్టాక్ అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రోగులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ తనిఖీల్లో ముత్తారం తహసీల్దార్ సుమన్, ఎంపీడీవో సురేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# క్రీడల పై అవగాహన పెంచుకుని...ఆలోచనతో ఆడండి

**-గెలుపు,ఓటములు సహజం -మంథని డీ.ఎల్.పీ.ఓ సతీష్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

క్రీడల పై అవగాహన పెంచుకుని...ఆలోచనతో ఆడాలని మంథని డీ.ఎల్.పీ.ఓ కొమ్మెర.సతీష్ అన్నారు. గురువారం సెంటినరీ కాలనీలో జేఎన్టీయూ కళాశాల స్టేడియంలో అండర్- 16 క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. క్రీడలు ఆడే చిన్నారులు పోటీ తత్వం పెంచుకోవాలని ఈర్ష్య, ద్వేషాలను వదిలి వేయాలని ఆయన కోరారు. గెలుపు ఓటములను పట్టించుకోవదని, వాటిని సహజంగా తీసుకోవాలని సూచించారు. అయినప్పటికీ గెలుపు కోసం పోరాటం చేయాలని... పోరాటంలో నిర్లక్ష్యం వహించవద్దని కోరారు. ఈ సందర్భంగా సెంటినరీ కాలనీ, గోదావరిఖని కృష్ణవేణి పాఠశాల జట్లు పోటీపడ్డాయి.టీ-20 క్రికెట్ పోటీలను దసరా సెలవుల సందర్భంగా రత్నాపూర్ గ్రామానికి చెందిన పల్లె సాక్షిత్ రావు ఆధ్వర్యంలో పోటీలు



నిర్వహిస్తున్నారు. ఈ పోటీలు శుక్రవారం ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీఓ దేవరకొండ ఉమేష్,మాజీ వార్డ్ మెంబర్ తన్నీరు. ప్రదీప్ పాల్గొన్నారు.

# గౌడ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని తుంగూరు గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌడ సంఘం అధ్యక్షులుగా శీలం లింగన్న గౌడ్, ని కులస్తులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన గౌడ సంఘం అధ్యక్షులు లింగన్న గౌడ్ మాట్లాడుతూ బీర్పూర్ మండలంలోని గౌడ సంఘంల ఉన్నతికి అభివృద్ధికి కృషి చేస్తానాని గౌడ కులస్తుల ఐక్యతకు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లడానికి కృషి చేస్తామని తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన తుంగూరు గౌడ సంఘం కులస్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



# అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు పట్టివేత కేసు నమోదు

**సూర్య, సెంటినరీ కాలనీ**

అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ చంద్ర కుమార్ తెలిపారు. తెల్లవారుజామున గోదావరి నది నుండి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఎస్ఐ చంద్రకుమార్ తన సిబ్బందితో రాజాపూర్ గ్రామం వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా ఎలాంటి అనుమతి లేని నాలుగు ఇసుక ట్రాక్టర్లు దొరకడంతో వాటిని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ట్రాక్టర్లకి సంబంధించిన యజమానులు మరియు డ్రైవర్లు మొత్తం ఎనిమిది మందిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై చంద్రకుమార్ మాట్లాడుతూ ఈ విధంగా ఎవరైనా అనుమతి లేకుండా ఇసుక తరలించినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.

# బేగంపేటలో డీ.ఎల్.పి.ఓ, తహసిల్దార్ పర్యటన

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేటలో గురువారం మంథని డీ.ఎల్.పి.ఓ కొమ్మెర సతీష్, తహసీల్దార్ బోర్కరి రాంచందర్ రావు లు పర్యటించారు. గ్రామంలోని కమ్మరివాడ లో పర్యటించిన అధికారులు మురుగునీటి కాలువ పై నెలకొన్న వివాదం గురించి ప్రజలతో మాట్లాడారు.ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారి పైన కఠిన చర్యలుంటాయని, కాలువ నుంచి మురుగు నీరు బయటకు వెళ్లకుండా ఆటంకపరిచే వారిపై చర్యలు తప్పవన్నారు. గ్రామపంచాయతీ నుండి నోటీసులు పంపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డి.ఎల్.పివో సతీష్ హెచ్చరించారు.ఐదు రోజుల్లో డ్రైనేజీ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని తెలిపారు.అనంతరం గ్రామంలోని బొంతలవాడతో పాటు ఇతర వార్డులను సందర్శించారు సమస్యలను పరిష్కారించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ దేవరకొండ. ఉమేష్, కార్యదర్శి రత్నాకర్,కాంగ్రెస్ నాయకులు దాసరి శివ లు పాల్గొన్నారు.

# వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్స వాలు సందర్భంగా మండలం లోని రాఘవపూర్ లోని రెడ్డి వృద్ధాశ్రమంలో వయోవృద్ధులకు జిల్లా మహిళా సాధికారిక కేంద్రం మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిపిహెచ్వో డాక్టర్ అన్న ప్రసన్నకుమారి మాటాడుతూ వయో వృద్ధులకు పౌష్టిక ఆహారము అలవాట్లుప్ వ్యక్తిగత పరిశుభ్రత గురించి సూచించారు. వృద్ధాప్యం అనేది శాపం కాదని ఇది మన జీవితంలో ఒక భాగం అని దీనిని అందరూ ఆనందంగా ఆనందంగా గడపాలని వారిలో ఉన్న ఒంటరితనాన్ని తొలగించేలా వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాలని అన్నారు. వారి యొక్క ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకు న్నారు అందరికీ పరీక్షలు చేపట్టి మందుల పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అన్న ప్రసన్నకుమారి ఏడిపిహెచ్వో, డాక్టర్ రాజమౌళి పిఓ ఇన్ సిడి, డాక్టర్ మమత, ఎంవో రాఘవపూర్ ,మధుసూదన్ డిపిసి -2 ఎన్సిడి, జనరల్ స్పెషలిస్ట్ చంద్రు స్వప్న సూపర్వైజర్లు విమల తిరుప తమ్మ, ఏ ఎన్ ఎం ఆదిలక్ష్మి ఆశా వర్కర్లు వృద్ధులు పాల్గొన్నారు.